
శనివారం 17 జనవరి 2026
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




మంగళగిరి ప్రీమియర్ లీగ్‌లో
## మంత్రి లోకేష్ సందడి
6




### గ్రీన్ అమోనియా ఉత్పత్తిలో..
## కొత్త చరిత్రకు శ్రీకారం

- ఏపీలో అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్రాజెక్టు
- రూ.13 వేల కోట్లతో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్లాంట్‌కు నేడు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- కాకినాడలో 495 ఎకరాల్లో ఏర్పాటు.. 2,600 మందికి ఉద్యోగాలు
- ఏడాదికి 1 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి

2



- యువత భవితను తీర్చిదిద్దే కేంద్రం
- తిరుపతిలో అతిపెద్ద రీసెర్చ్ సెంటర్
- ఏర్పాటుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్
- ఏపీ ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ -AP FIRST పేరిట ఏర్పాటు
- తిరుపతి IIT-IISER సంయుక్త నిర్వహణ
- ఏరో స్పేస్-డిఫెన్స్, ఐటీ-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహాదారులతో సమావేశంలో సీఎం అంగీకారం
- యువత భవిష్యత్తుకు బాటలు వేసేలా పరిశోధనలు అవసరమని సూచన
- యువతకు... రాష్ట్రానికి మేలు జరిగేలా అతిపెద్ద రీసెర్చ్ కేంద్రంగా ఏపీ ఫస్ట్‌ను అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి

# ఏపీ ఫస్ట్..!



2

# సుస్థిరాభివృద్ధి లక్ష్యం

- స్వర్ణ నారావారి పల్లె తరహాలో స్వర్ణ చంద్రగిరికి ప్రణాళిక
- అభివృద్ధి ప్రణాళికల్ని ప్రకటించిన సీఎం చంద్రబాబు



తిరుపతిజిల్లాలోని చంద్రగిరి మండలాన్ని అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దేందుకు స్వర్ణ చంద్రగిరి ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించాను. కందులవారిపల్లి, చిన్న రామాపురం, ఎ. రంగంపేట గ్రామాలను కలిపి స్వర్ణ నారావారిపల్లికి కార్యక్రమానికి ఎంపిక చేసి... ప్రత్యేక ప్రాజెక్టు అమలు ద్వారా ఒక్క ఏడాదిలోనే అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. అన్ని ఇళ్లకూ వంద శాతం సౌర ప్యానెళ్లను అమర్చడం, శాస్త్రీయ పద్ధతుల్లో పాడిపరిశ్రమను ప్రోత్సహించడం, ప్రకృతి సేద్యం విస్తరణ, తదితర ప్రణాళికల ద్వారా స్థానికుల తలసరి ఆదాయం 20 శాతం మేర పెరిగింది. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో చంద్రగిరి మండలం అంతటా ఈ ప్రాజెక్టును విస్తరించాలని.. నిర్దేసించుకున్న ఫలితాలను ఏడాదిలోపు సాధించాలని అధికారులకు సూచించాను. స్వర్ణ చంద్రగిరి ప్రాజెక్టు అమలుతో ఏడాదిలో ఈ మండలంలోని ఆయా గ్రామాల ప్రజల జీవనప్రమాణాలు మెరుగు పడే పరిస్థితిని తీసుకువస్తాం.

– సీఎం చంద్రబాబునాయుడు

4

### ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక
## జగ్గన్నతోట ప్రభల తీర్థం..

కోనసీమలోని జరుగుతున్న జగ్గన్నతోట ప్రభల తీర్థం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. 476 సంవత్సరాలుగా ఎంతో ప్రశస్థమైన జగ్గన్నతోట ప్రభల తీర్థానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ హెూదా కల్పించింది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ ప్రభల తీర్థం సమయంలో లోక కళ్యాణార్థమై ఏకాదశ రుద్రులు ఇక్కడ సమావేశమవుతారని అందరి విశ్వాసం. దాదాపు 5 లక్షల మంది హాజరయ్యే ఈ వేడుకకు రాష్ట్ర పండుగ హెూదా కల్పించడం ద్వారా ప్రభుత్వ పరంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతాయి. ఉత్సవం వైభవంగా జరగాలని కోరుకుంటూ.... అందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తున్నాను.

– సీఎం చంద్రబాబునాయుడు



- భక్తిశ్రద్ధలతో ప్రభల తీర్థంలో పాల్గొన్న మంత్రి సుభాష్
- 11 గ్రామాల నుంచి తరలివచ్చిన ఏకాదశ రుద్రుల ప్రభలు
- లక్షలాదిగా హాజరై తిలకించిన భక్తజనం
- రాష్ట్ర పండుగ హెూదాతో విస్తృత ఏర్పాట్లు చేసిన అధికారులు

8

## వైకల్యాన్ని జయించి స్ఫూర్తిగా నిలిచారు

- చింతక్రింది సాయిజ్యోతికి మంత్రి లోకేష్ అభినందనలు
- మంగళగిరికి చెందిన అంధ రచయిత్రి రాసిన నవలను ఆవిష్కరించిన మంత్రి



5

### ఏపీలో స్టార్టప్‌లకు అనుకూల వాతావరణం
**- సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): జాతీయ స్టార్టప్ దినోత్సవం సందర్భంగా, స్టార్టప్ వ్యవస్థాపకులు, ఉద్యోగులు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, ఆశావహులందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. మొదటి అడుగు వేస్తున్న ప్రతి స్టార్టప్ వ్యవస్థాపకుడికి, కొత్త ఆవిష్కరణల కోసం కృషి చేస్తున్న ప్రతి బృందానికి తోడుగా నిలుస్తాం. మీ ఆలోచనలు, ధైర్యం, సంకల్పం కొత్త అవకాశాలను, ఉపాధిని సృష్టిస్తున్నాయి. భారతదేశ వృద్ధి రేటును బలోపేతం చేస్తున్నాయి. దేశం రూపురేఖలు మారుస్తున్నాయి. విలువైన మీ ప్రయాణంలో మేం కూడా మీతో పాటు ఉంటాం. మా రాష్ట్రంలో స్టార్టప్‌లకు పూర్తి సానుకూల వాతావరణం ఉంది. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించేందుకు అండగా ఉంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### నారావారిపల్లెలో
## సంక్రాంతి సంబరాలు

- గ్రామదేవత దొడ్డి గంగమ్మ, కులదేవత నాగాలమ్మకు ప్రత్యేక పూజలు
- కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న మంత్రి నారా లోకేష్

7





## ఊళ్లకు ఉత్సవశోభ!

- ప్రజల అవసరాలు తీర్చాం... ఆకాంక్షలు నెరవేరుద్దాం
- ఉద్యోగులకు 60 నెలల పెండింగ్ డీఏలను ఇచ్చాం
- నీరు-చెట్టు బిల్లులు చెల్లించాం

- ఈ ఏడాది విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా ప్రణాళికలు
- మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు
- అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం

3

చైతన్యరథం

# ఏపీ ఫస్ట్..!

- యువత భవితను తీర్చిదిద్దే కేంద్రం - తిరుపతిలో అతిపెద్ద రీసెర్చ్ సెంటర్
- ఏర్పాటుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్
- ఏపీ ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ- AP FIRST పేరిట ఏర్పాటు
- తిరుపతి IIT-IISER సంయుక్త నిర్వహణ
- ఏరో స్పేస్-డిఫెన్స్, ఐటీ-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహాదారులతో సమావేశంలో సీఎం అంగీకారం
- యువత భవిష్యత్తుకు బాటలు వేసేలా పరిశోధనలు అవసరమని సూచన
- యువతకు... రాష్ట్రానికి మేలు జరిగేలా అతిపెద్ద రీసెర్చ్ కేంద్రంగా ఏపీ ఫస్ట్‌ను అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి



అమరావతి (చైతన్యరథం): యువతరం భవిష్యత్తును తీర్చిదిద్దేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని... ఆ దిశగా వారికి అన్ని విధాలా సహకరించేలా రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు భవిష్యత్తులో ఏయే రంగాల్లో అవకాశాలు ఉంటాయో గుర్తించడంతో పాటు...ఆయా రంగాల్లో వారిలో నైపుణ్యాన్ని పెంచడంపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏరో స్పేస్-డిఫెన్స్, ఐటీ-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహాదారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రోన్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ కేంద్రం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఏపీ ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ-AP FIRST పేరుతో తిరుపతిలో రీసెర్చ్ కేంద్రం ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్నారు. వివిధ రంగాల్లో కంపెనీలు కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి. ఎయిరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ టెక్నాలజీ, ఏఐ-సైబర్ సెక్యూర్టీ, సెమీ కండక్టర్ల డివైసెస్-సెన్సార్లు, క్వాంటం టెక్నాలజీ, హెల్త్ కేర్, బయో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, రూరల్ ఏరియా టెక్నాలజీ వంటి రంగాలు భవిష్యత్తులో కీలకం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనికి అనుగుణంగా పాలసీలు రూపొందిస్తోంది. ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టే కంపెనీలను ప్రోత్సహిస్తోంది. దేశంలో తొలిసారిగా గ్రీన్ ఎనర్జీ రంగంలో గ్రీన్ అమోనియా ప్లాంట్ కాకినాడలో ఏర్పాటు చేయబోతున్నాం. ఈతరహాలో కొత్త ఆవిష్కరణలకు... వివిధ స్టార్టప్ కంపెనీలకు రాష్ట్రంవేదికగా నిలవాల్సిన అవసరం ఉంది. ఇలా వచ్చే కంపెనీలకు... పరిశ్రమలకు నైపుణ్యమున్న యవతను అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఈ మేరకు భవిష్యత్తులో డిమాండ్ ఉన్న రంగాలకు పెద్దపీట వేయడమే కాకుండా...స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. వీటికి రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఓ అతి పెద్ద రీసెర్చ్ కేంద్రం అవసరం. తిరుపతిలో ఏర్పాటు చేయబోతున్న ఏపీ-ఫస్ట్ వ్యవస్థ ఆ అవసరాలను తీర్చేలా... రాష్ట్రంలోని యువతకు సహకరించేలా పూర్తి స్థాయిలో పనిచేయాలి. తిరుపతిలోని ఐఐటీ-ఐఐఎస్ఈఆర్ రెండు ప్రముఖ జాతీయ విద్యా సంస్థల కాంబినేషన్లో ఏపీ-ఫస్ట్ ఏర్పాటు కాబోతోంది. దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దాలి. ఏపీ ఫస్ట్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వంతోనూ సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబు చెప్పారు.

## వర్శిటీలు, కంపెనీలు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అనుసంధానం

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన నిరంతరం ఏపీని అభివృద్ధి చేయడంతోపాటు...యువతకు చక్కటి ఉపాధి కల్పించడంపైనే ఉంటుంది. సంక్షేమానికి-అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఏ స్థాయిలో ఆలోచన చేస్తుందో... యువతకు మెరుగైన అవకాశాలు అందించే విషయంలోనూ అదే స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీంట్లో భాగంగానే ఏపీ ఫస్ట్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. యూనివర్శిటీలు, వివిధ రంగాల్లో ప్రముఖ స్థానంలో ఉన్న కంపెనీలతో ఏపీ ఫస్ట్ సమన్వయం చేసుకోవాలి. ఇప్పటికే వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ యూనివర్శిటీల్లో విద్యార్థులు కొత్త కొత్త ఆవిష్కరణలు చేస్తున్నారు. వాటిని అందిపుచ్చుకోవాలి. దీంతో యువతలో వివిధ రంగాల్లో నైపుణ్యం పెంచేందుకు పరిశ్రమలు, కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉండాలి. దీంతో పాటు అందుబాటులోకి వస్తోన్న టెక్నాలజీలు ఏంటీ... ఏయే రంగాల్లో అభివృద్ధి జరుగుతోందనే విషయాలను గుర్తించి.. వాటిని కరిక్యులమ్‌లో చేర్చేలా విద్యా సంస్థలతో సంప్రదింపులు జరపాలి. ఈ మేరకు ఆయా విద్యా సంస్థలకు కరిక్యులమ్ ప్రిపేర్ చేసేలా ఏపీ ఫస్ట్ పని చేయాల్సిన అవసరం ఉంటుంది. గతంలో ఐటీని ప్రమోట్ చేయడం వల్ల ఇప్పుడు తెలుగువాళ్లు ఐటీలో మేటిగా ఉన్నారు. అలాగే ఫార్మా రంగంలో భవిష్యత్ ఉంటుందని గుర్తించడం వల్లే తెలుగు రాష్ట్రాలు ఫార్మాలో అగ్రభాగాన ఉన్నాయి. ఇదే తరహాలో భవిష్యత్ రంగాలను నేటి యువత అందిపుచ్చుకోవాలి. దానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. యువత భవిత కోసం... స్టార్టప్ కంపెనీలకు మరింత చేయూతనివ్వడం కోసం ఏపీ ఫస్ట్ వ్యవస్థ కృషి చేయాలి. వచ్చే మూడేళ్లల్లో కీలక పురోగతి కనబరిచేలా ఏపీ ఫస్ట్ పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## డ్రోన్లతో సేవలందించవచ్చని నిరూపిద్దాం


డ్రోన్ కార్పొరేషన్‌ను మరింత బలోపేతంచేయాలి. ప్రకృతి వైపరీత్యాల సందర్భాల్లో డ్రోన్లను వినియోగించి బాధితులకు సేవలుఅందించాం. ఇప్పుడు అంతకు మించిన స్థాయిలో డ్రోన్లను వినియోగించుకుని ప్రజలకు సేవలు అందించేలా చూడాలి. వ్యవసాయం, మెడికల్ ఎమర్జెన్సీ వంటి వాటిల్లో డ్రోన్ల వినియోగం పెరగాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ ఫ్యూచర్ టెక్నాలజీలు.. కానీ వీటికి మనం ఇప్పటి నుంచే సంసిద్ధం కావాల్సి ఉంది. వివిధ దేశాల్లో డ్రోన్ల ద్వారా ఎలాంటి సేవలు అందుతున్నాయోననే అంశాన్ని పరిశీలించాలి... అధ్యయనం చేయాలి. టెక్నాలజీ విషయంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ ఉండాలి. టెక్నాలజీని అందరూ అందిపుచ్చుకున్నాక... మనం అప్పుడు మేల్కొనే కంటే... ముందుగానే టెక్నాలజీని అందిపుచ్చుకునేలా మన వ్యవస్థలను సిద్ధం చేయాలి.డ్రోన్ కార్పొరేషన్ నిపుణులతో కూడిన సలహా బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలి. వచ్చే ఇంటర్నేషనల్ డ్రోన్ డే నాటికి డ్రోన్ల ద్వారా సేవలు ఏ విధంగా అందించవచ్చోననే అంశంపైరాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలకు కళ్లకు కట్టేలా చూపాలి. డ్రోన్ ట్యాక్సీ, డ్రోన్ అంబులెన్స్ వంటి అంశాల్లో లోతుగా అధ్యయనం చేయండి. కేంద్రంతో సంప్రదింపులు జరిపి.. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ మేనేజ్మెంట్ వ్యవస్థ తరహాలో డ్రోన్ ట్రాఫిక్ కంట్రోల్ మేనేజ్మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చేమోననేది పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏరో స్పేస్ డిఫెన్స్ సలహాదారు సతీష్‌రెడ్డి, ఐటీ-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహాదారు అమిత్ దుగర్, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ, ప్రొఫెసర్ సెంథిల్ కుమార్, డీఎంటీఐ డైరెక్టర్ కల్నల్ పీఎస్ రెడ్డి సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ అమోనియా ఉత్పత్తిలో..

# కొత్త చరిత్రకు శ్రీకారం

- ఏపీలో అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్రాజెక్టు
- రూ.13 వేల కోట్లతో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్లాంట్‌కు నేడు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- కాకినాడలో 495 ఎకరాల్లో ఏర్పాటు..2,600 మందికి ఉద్యోగాలు
- ఏడాదికి 1 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్లీన్ ఎనర్జీ రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించబోతోంది. గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత గ్రీన్ అమోనియా పరిశ్రమ ఏర్పాటుతో దేశంలోనే అతిపెద్ద పర్యావరణ హిత పరిశ్రమలలో ఒకటిగా నిలిచి చారిత్రాత్మక అడుగు వేయనుంది. గత ఏడాది గ్రీన్‌కో గ్రూప్‌నకు చెందిన ఏఎమ్ గ్రీన్ సంస్థకు ఏడాదికి 1 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వగా... ఏడాదిలోనే ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చడం గమనార్హం. ఈ పరిశ్రమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారం ఉదయం కాకినాడలో శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి అమరావతి నుంచి కాకినాడకు వెళ్లి 11.20 గంటలకు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం కార్యక్రమానికి హాజరైనవారిని ఉద్దేశించి ప్రసంగిస్తారు.




## రూ.13 వేల కోట్ల పెట్టుబడులు... 2,600 ఉద్యోగాలు

గ్రీన్ హైడ్రోజన్‌ను ఉపయోగించి కార్బన్ ఉద్గారాలు లేకుండా పూర్తిగా పునరుత్పాదక శక్తితో తయారయ్యే గ్రీన్ అమోనియాను ఏఎమ్ గ్రీన్ సంస్థ ఉత్పత్తి చేయనుంది. బొగ్గు, చమురు, సహజ వాయువులతో తయారయ్యే గ్రే, బ్లూ అమోనియాకు భిన్నంగా ఈ ఉత్పత్తి జరుగుతుంది. ఇది పర్యావరణానికి ఏమాత్రం హానికరం కాదు. ప్రపంచం మొత్తం డీకార్బనైజేషన్, నెట్-జీరో ఎమిషన్స్ లక్ష్యాల వైపు అడుగులు వేస్తున్న తరుణంలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా భవిష్యత్ ఇంధనాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్ట్ దేశానికే గర్వకారణంగా నిలవనుంది. నాగార్జున ఫెర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్ పాత గ్రే అమోనియా ప్లాంట్‌ను గ్రీన్ ప్లాంట్‌గా అభివృద్ధి చేస్తున్నారు. 495 ఎకరాల్లో రూ.13 వేల కోట్ల పెట్టుబడితో ఏఎమ్ గ్రీన్ సంస్థ ఈ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా సుమారు 2,600 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. 2027 చివరినాటికి ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు.


## ఎగుమతులకు అద్భుత అవకాశం

ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్లాంట్ కాకినాడ పోర్ట్‌కు కేవలం 1 కిలోమీటర్ దూరంలో ఉంటుంది. దీనివల్ల గ్రీన్ అమోనియాను అవసరమైన ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేందుకు అవకాశం ఉండనుంది. ఏఎమ్ గ్రీన్ సంస్థ ఇప్పటికే జర్మనీకి చెందిన యూనిపర్ ఎస్‌ఈతో ఒప్పందం కుదుర్చుకుంది. 2028 నుంచి ఏడాదికి 125 కేటీపీఏ గ్రీన్ అమోనియాను ఆ దేశానికి ఎగుమతి చేయనుంది. అలాగే మలేషియాకు చెందిన పెట్రోనాస్, సింగపూర్‌కు చెందిన జీఐసీ, యూఏఈకి చెందిన ఏడీఏఐ వంటి సంస్థల సహకారంతో ఏర్పాటు చేస్తోన్న ఈ ప్రాజెక్ట్ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందనుంది. ఈ ప్రాజెక్టుతో పాటే కాకినాడలోనే రూ.2,000 కోట్ల వ్యయంతో 2 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ తయారీ యూనిట్‌ను కూడా ఏఎమ్ గ్రీన్ ఏర్పాటు చేస్తోంది.

# ఊళ్లకు ఉత్సవశోభ!

- ప్రజల అవసరాలు తీర్చాం... ఆకాంక్షలు నెరవేరుద్దాం
- ఉద్యోగులకు 60 నెలల పెండింగ్ డీఏలను ఇచ్చాం
- నీరు-చెట్టు బిల్లులు చెల్లించాం
- ఈ ఏడాది విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా ప్రణాళికలు
- మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు
- అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం

నారావారిపల్లె (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి పల్లె పండుగ శోభతో కళకళలాడుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల అవసరాలు తీర్చాం.. ఆకాంక్షలు నెరవేరుద్దామన్నారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు పండుగ వాతావరణం కనబడుతోందన్నారు. ప్రతి జిల్లాలోనూ ఉత్సవ వాతావరణంలో ప్రజలు పండుగ చేసుకుంటున్నారన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో తిరుపతి జిల్లా నారావారిపల్లె నుంచి టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. గ్రామానికి రాగానే చిన్ననాటి జ్ఞాపకాలన్నీ గుర్తుకు వస్తాయన్నారు. మన ఆచారాలను, సంస్కృతి, సంప్రదాయాలను మర్చిపోతే జాతి ఉనికి ఉండదు. ప్రకృతిని ప్రేమించడం, పశు సంపదను పూజించే పండుగ ఈ సంక్రాంతి. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు పండుగ వాతావరణం కనబడుతోంది. ప్రతి జిల్లాలోనూ ఉత్సవశోభ వెల్లివిరుస్తోంది. కేరళలో పడవ పోటీలను తలపించే రీతిలో ఆత్రేయపురంలో పడవల పోటీలు జరుగుతున్నాయి. జగ్గన్నతోట ప్రభల ఉత్సవం అద్భుతంగా జరుగుతోంది... దీన్ని రాష్ట్ర పండుగగా చేపడుతున్నాం. ఉత్తరాంధ్రలో, గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో పెద్ద ఎత్తున సంక్రాంతి పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కడప జిల్లా గండికోటలో ఉత్సవాలు, సూళ్లూరు పేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ వంటివి జరుగుతున్నాయి. రాష్ట్రంలో ప్రతి ప్రాంతంలోనూ పర్యాటక కేంద్రాలు ఉన్నాయి... వాటిని అభివృద్ధి చేసుకునే దిశగా పని చేస్తున్నాం. ఇప్పుడు పల్లెల్లోకి వెళ్లిన వారికి గుంతలు పడ్డ రోడ్లు కన్పించడం లేదు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వెళ్తున్నాం. గ్రీన్ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. గ్రామాల్లోని ప్రతి ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రకృతి వ్యవసాయ సాగును ప్రోత్సహిస్తున్నాం. పరిశుద్ధమైన, ప్రశాంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాం. 2025లో ప్రజల అవసరాలను తీర్చాం...



2026లో వారి ఆకాంక్షలను నెరవేర్చేలా పని చేయాలి. సంక్షేమం, అభివృద్ధితో సుపరిపాలనకు నాంది పలికాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ గవర్నెన్స్ డెలివరింగ్ విధానం వైపు వెళ్తున్నాం. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహించాం. పోలీస్ రిక్రూట్‌మెంట్ పూర్తిచేశాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, ఎన్టీఆర్ భరోసా, అన్న క్యాంటీన్ వంటి పథకాలు అమలు చేశాం. ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నాం. ఈ ఏడాది 42 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి రూ.10 వేల కోట్లు రైతులకు చెల్లించామని సీఎం చంద్రబాబు చెప్పారు.

### విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం

అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీల భారం తగ్గిస్తున్నాం. ట్రూడౌన్ విధానంతో 13 పైసలు తగ్గించాం. ఈ ఏడాది విద్యుత్ ఛార్జీలను మరింత తగ్గించేలా కృషి చేస్తున్నాం. రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందిస్తున్నాం. ఏడాదిలో రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తాం. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికే వచ్చాయి. 30 శాతం మేర పీపీపీ ప్రాజెక్టులు కేంద్రం మన రాష్ట్రానికే కేటాయించింది. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం, మార్కాపురం జిల్లాలకు నీళ్లిసామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### అన్ని ఎన్నికల్లో గెలవాలి

అన్ని వర్గాలు ఆనందంగా ఉండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఉద్యోగులకు రూ.1,100 కోట్లతో డీఏ ఎరియర్స్, సరెండర్ లీవ్ చెల్లించాం. సీపీఎస్ ఉద్యోగులకు 60 నెలలుగా చెల్లించని డీఏ ఎరియర్స్ చెల్లించాం. 2019కి ముందు పనులు చేసిన నీరు చెట్టు బిల్లులు కూడా క్లియర్ చేశాం. పార్టీ పరంగా పార్లమెంట్ స్థాయి వరకు పదవులు భర్తీ చేశాం...త్వరలోనే రాష్ట్ర కమిటీ నియామకం చేపడతాం. కూటమి ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రం బాగుంటుంది. రాబోయే అన్ని ఎన్నికల్లో కూటమి విజయం సాధించాలి గెలవాలి. ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను నేతలు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## పండుగ కోసం..
# ఉత్సాహంగా స్వగ్రామాలకు జనం

- ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం
- పీ-4తో ఆర్థిక అసమానతల తగ్గింపు
- హెల్దీ, వెల్దీ, హ్యాపీ రాష్ట్రంగా ఏపీ
- 2027కి రెవెన్యూ సమస్యల పరిష్కారం
- నారావారిపల్లెలో మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు



నారావారిపల్లె (చైతన్యరథం): గతంలో గ్రామాలకు వెళ్లడానికి ప్రజలు భయపడేవారని, ఈ ఏడాది చాలా ఉత్సాహంగా స్వగ్రామాలకు వెళ్లి పండగ చేసుకున్నారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా నారావారిపల్లెలో గురువారం మీడియాతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ జన్మభూమిని ఎవరూ మర్చిపోకూడదన్నారు. ప్రభుత్వ పాలసీలతో చదువుకుని పలువురు ఉన్నత స్థితికి చేరుకుంటున్నప్పటికీ, అయినా చాలామంది ప్రజల్లో ఇప్పటికీ సరైన జీవన ప్రమాణాలు లేవు. టెక్నాలజీ, ఆర్థిక సంస్కరణలు వచ్చినా ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. సంపద సృష్టి కంటిన్యూగా పెరుగుతోంది. ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందే దేశాల్లో భారత్ ఉంది. బిలియనర్స్ పెరుగుతున్నారు... అదే సమయంలో ఆర్థిక అసమానతలు కూడా పెరుగుతున్నాయి. అసమానతలు తగ్గకుంటే సంతృప్తి ఉండదు. అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తేనే నిజమైన సమసమాజం అవుతుంది. అందుకే పీ4 తీసుకొచ్చి 10 లక్షల కుటుంబాలను దత్తత తీసుకున్నాం. పీ4 లోభాగంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల వ్యవస్థ ద్వారా పేదరికం తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. 2026లో దీనిపై మరింత ఫోకస్ పెడతాం. ఒక్క డబ్బే కాదు...మేనేజ్మెంట్ స్కిల్ కావాలి. 3 రోజులుగా స్వగ్రామంలోనే ఉండి సమస్యలు కూడా తెలుసుకున్నాను. భోగి, సంక్రాంతి వేడుకలు నిర్వహించుకున్నాం. సంక్రాంతి రైతుల పండుగ. పంటలు ఇంటికి వస్తాయి. పంటలు, పిండి వంటలతో ఆనందంగా గడుపుతారు. ధాన్యం కొనుగోలు చేసి రూ.10 వేల కోట్లు చెల్లించి రైతులు ఆనందంగా ఉండేలా చూశాం. సంక్రాంతి రోజున పెద్దలను తలచుకుని నివాళులు అర్పిస్తాం. మన పెద్దలను మనం గుర్తు పెట్టుకోకపోతే వారసత్వం లేదు.. మనుషులకు జంతువులకు తేడా ఉండదు. కనుమ పండగ సందర్భంగా ప్రకృతిని ఆరాధించుకుని పశువులను పూజించుకుంటాం. కోడి పందేలను కూడా నిర్వహించుకుని సాంప్రదాయంగా గడిపేవాళ్లమని సీఎం చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

### జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం

2047 స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ 2047..దానికి అనుగుణంగా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించుకుని 2029కి, 2039కి ఏం చేయాలో టార్గెట్ పెట్టుకుని పని చేస్తున్నాం. జీవన ప్రమాణాలు పెరగాలనే ఉద్దేశ్యంతోనే పని చేస్తున్నాం. హెల్దీ, వెల్దీ, హ్యాపీ సొసైటీని నిర్మించాలి. ప్రతి ఒక్కరి ఆదాయం పెరగాలి. అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి. స్వర్ణ నారావారిపల్లెకు గతేడాది శ్రీకారం చుట్టాం. ఇక్కడ జీవన ప్రమాణాలు, ఆదాయం పెంచాలని ప్రణాళికలు అమలు చేశాం. రంగంపేట, కందులవారిపల్లె, చిన్నరామపురం 3 పంచాయతీలను పైలట్ గా తీసుకున్నాం.

స్పెషల్ ఆఫీసర్‌ను పెట్టుకుని గ్రామాల్లో ఏం చేయాలో అన్నీ చేస్తున్నాం. మరుగుదొడ్లు, దీపం, పింఛన్లు అందిస్తున్నాం. ఇల్లు లేని వారిని గుర్తించాం. ఇంటి స్థలాలున్నా కొందరికి సొంతిల్లు లేదు. అందుకే ఏడాదిలో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఏర్పాటు చేస్తాం. ఇంటింటికీ నీటి సరఫరాను కూడా అందించే కార్యక్రమం చేపడుతున్నాం. రోడ్ల నిర్మాణం కూడా చేపడుతున్నాం. రంగంపేటను జాతీయ రహదారికి అనుసంధానం చేస్తాం. చెత్తను వంద శాతం సేకరించి శాగ్రిగేషన్ చేస్తున్నాం. తడి చెత్త నుంచి కంపోస్ట్, పొడి చెత్తను సర్క్యులర్ ఎకానమీకి పంపుతున్నాం. పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నాం. హంద్రీనీవా నీరు పైప్ లైన్ ద్వారా మూలపల్లి రిజర్వాయర్‌కు తీసుకొస్తాం. అన్ని రిజర్వాయర్లు నీళ్లతో కళకళలాడుతున్నాయి. హెల్త్ విషయంలో సంజీవని తీసుకొచ్చాం. ఆరోగ్య కరమైన సొసైటీని తయారు చేస్తాం. కుప్పంలో సంజీవని సక్సెస్ అయింది... ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో అమలు చేస్తున్నాం. ఈ ఏడాదే రాష్ట్రమంతా సంజీవని అమలు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

### రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తాం

ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహిస్తాం. డెయిరీ పరిశ్రమకు పెద్దఎత్తున ప్రోత్సాహం అందిస్తున్నాం,స్కిల్ డెవలెప్మెంట్‌సెంటర్‌కూడా ప్రారంభించాం. స్కిల్స్ పెంచి అప్ గ్రేడ్ చేస్తాం. కేర్ అండ్ గ్రో కార్యక్రమం ద్వారా అంగన్వాడీ ఆయాలకు ట్రైనింగ్‌ఇస్తాం. రంగం పేట హైస్కూల్, జూనియర్ కాలేజీ కేంద్రంగా ఎడ్యుకేషన్‌పై దృష్టి పెట్టాం. పర్యాటకంలో భాగంగా తిరుపతి, రూరల్ ప్రాంతంలో హోం స్టేల కూడా ప్రాధాన్యం ఇస్తాం. తిరుపతి చెరువులకు, విజయవాడ కెనాల్స్‌కు, విశాఖకు బీచ్‌కు ప్రసిద్ధి.తిరుపతి రాబోయే రోజుల్లో వెడ్డింగ్ డెస్టినేషన్ హబ్‌గా మారుతుంది. శెట్టిపల్లి భూ వివాదాన్ని కూడా పరిష్కరించాం. తిరుపతి, విశాఖ, అమరావతిని మెగా సిటీలుగా తీర్చిదిద్దుతాం. గత ప్రభుత్వంలో ఇష్టం లేని వారి భూములు 22ఏలో పెట్టారు. గందరగోళం సృష్టించారు. మేం ఏడాది కాలం లక్ష్యంగా పెట్టుకుని సర్వే పూర్తి చేసి రూపాయి కూడా లేకుండా క్యూఆర్ కోడ్ తో పాసు పుస్తకాలు ఇస్తున్నాం. 2027నాటికి రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తాం. అదొక్కటే నాకు పెద్ద బాధ్యత. ప్రతి నెలా 9న పట్టాదారు పుస్తకాలు అందిస్తాం. జాయింట్ కలెక్టర్లు ఈరెవెన్యూ సమస్యలపైనే ఈ ఏడాది మొత్తం పని చేసారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# సుస్థిరాభివృద్ధి లక్ష్యం



- స్వర్ణ నారావారి పల్లె తరహాలో స్వర్ణ చంద్రగిరికి ప్రణాళిక
- అభివృద్ధి ప్రణాళికల్ని ప్రకటించిన సీఎం చంద్రబాబు

తిరుపతి (చైతన్యరథం): తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలాన్ని అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దేందుకు స్వర్ణ చంద్రగిరి ప్రణాళికల్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. స్వర్ణ కుప్పం, నారావారి పల్లె తరహాలోనే సుస్థిరాభివృద్ధి లక్ష్యాన్ని సాధించేందుకు వీలుగా ఈ ప్రణాళికల్ని అమలు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. చంద్రగిరి మండలంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ఈ అభివృద్ధి ప్రణాళికల్ని అమలు చేయనున్నారు. గత ఏడాది సంక్రాంతికి కందులవారి పల్లి, చిన్న రామాపురం, ఎ రంగంపేట గ్రామాలను కలిపి స్వర్ణ నారావారిపల్లి కార్యక్రమానికి ఎంపిక చేశారు. స్వర్ణ నారావారి పల్లె ప్రాజెక్టు ద్వారా ఒక్క ఏడాదిలోనే అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. ఏడాది కాలంలోనే అన్ని ఇళ్లకూ వంద శాతం సౌర ప్యానెళ్లను అమర్చడం ద్వారా ఇంధన స్వయం సమృద్ధిని సాధించింది. తద్వారా ప్రతీ ఇంటికీ ఉచితంగానే విద్యుత్ వెలుగులు వచ్చాయి. శాస్త్రీయ పద్ధతుల్లో పాడిపరిశ్రమను ప్రోత్సహించడం, ప్రకృతి సేద్యం విస్తరణ, తదితర ప్రణాళికల ద్వారా తలసరి ఆదాయం 20 శాతం మేర పెరిగింది. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేలా ప్రత్యేక స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ కార్యక్రమాలను కూడా సమర్ధవంతంగా అమలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి సంతృప్త స్థాయిలో ప్రతీ లబ్ధిదారుడికి చేరేలా చూడటంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనను స్వర్ణ నారావారిపల్లె కార్యక్రమంలో భాగంగా అమలు చేశారు. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో చంద్రగిరి మండలం అంతటా ఈ ప్రాజెక్టును విస్తరించాలని..ఏడాదిలోపు నిర్దేశించుకున్న ఫలితాలను సాధించాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షలో ఈ మేరకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## పశువులు మనకు అసలైన సంపద

**- సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): పశు సంపద మనకు అసలైన సంపద అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతుల జీవితాలతో విడదీయరాని అనుబంధం పెనవేసుకొన్న పశు సంపదను పూజించే పవిత్ర కర్తవ్యాన్ని కనుమ పండుగ మనకు బోధిస్తుందన్నారు. ఆ విలువలను కాపాడుకుంటూ రైతులు ముందుకు సాగాలని సీఎం ఆకాంక్షించారు. పశు పక్ష్యాదులను చక్కగా చూసుకుంటే ప్రకృతి కూడా కరుణిస్తుంది. అన్నదాతా సుఖీభవ అంటూ ఆశీర్వదిస్తుందన్నారు.

## ప్రకృతి పండుగ కనుమ

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): పాడి పంటల సిరులనిచ్చే పశువులను పూజించే గొప్ప సంప్రదాయం..కనుమ పండుగ అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. కనుమకు ఊరూవాడా కొత్తకళ సంతరించుకువటాయన్నారు. వ్యవసాయానికి సాయమై నిలిచి, అన్నదాతల సేద్యానికి అండగా నిలిచే పశువులను దైవంగా కొలిచే గొప్ప ప్రకృతి పండుగ కనుమ అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## టీడీపీ నేత మహమ్మద్ జాఫర్ మృతిపై సీఎం చంద్రబాబు విచారం


అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నెల్లూరు సిటీ 42, 43వ క్లస్టర్ ఇంఛార్జ్ మహమ్మద్ జాఫర్ షరీఫ్ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. తెల్లవారుజామున విజయవాడ నుంచి నెల్లూరు వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మహమ్మద్ జాఫర్ గాయపడి ఒంగోలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. జాఫర్ మృతి పంట్ల సంతాపం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి...వారి కుటుంబంలో విషాదం నెలకొనడం బాధాకరమని అన్నారు. క్లస్టర్ ఇంఛార్జ్‌గా పార్టీ పట్ల అంకితభావంతో మహమ్మద్ జాఫర్ షరీఫ్ పనిచేశారని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన సీఎం... పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# గ్రామదేవతలకు సీఎం చంద్రబాబు పూజలు

**- ప్రజల నుంచి అర్జీల స్వీకరణ**

నారావారిపల్లె (చైతన్యరథం): నారావారిపల్లెలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కుటుంబంతో కలిసి గ్రామ దేవతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూజలు నిర్వహించారు. దొడ్డి గంగమ్మ, నాగాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకముందు సీఎం చంద్రబాబుకు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు.

పండితులు వేద ఆశీర్వాదాన్ని ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం సీఎం చంద్రబాబు తన తల్లిదండ్రులు ఖర్జూర నాయుడు, అమ్మణ్ణమ్మ, తమ్ముడు రామ్మూర్తి నాయుడు సమాధుల వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. ఇంటి ఆవరణలోని ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాల వేసి సీఎం నివాళులు అర్పించారు. సీఎం నారావారిపల్లెలోనే ఉండటంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలు విన్నవించుకునేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారి వద్దకు వెళ్లి అర్జీలను అందుకున్న సీఎం చంద్రబాబు.. వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు.















# వైకల్యాన్ని జయించి స్ఫూర్తిగా నిలిచారు





- చింతక్రింది సాయిజ్యోతికి మంత్రి లోకేష్ అభినందనలు
- మంగళగిరికి చెందిన అంధ రచయిత్రి రాసిన నవలను ఆవిష్కరించిన మంత్రి

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి 26వ వార్డుకు చెందిన విభిన్న ప్రతిభావంతురాలు చింతక్రింది సాయిజ్యోతి రచించిన 'చేయి వీడని చెలిమి' అనే నవలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను కుటుంబంతో సహా సాయిజ్యోతి కలిశారు. అంధురాలైన సాయిజ్యోతి మొబైల్‌లో వాయిస్ ఇన్‌పుట్ సాంకేతిక పరిజ్ఞానం సాయంతో రచనలు చేస్తున్నారు. 'చైత్రశ్రీ' కలం పేరుతో కవితాంజలి అనే కవితా సంపుటితో పాటు 'మంచుతాకిన ప్రేమ', 'ఎవరు అతను' అనే నవలలు, సామాజిక స్పృహ కలిగించే కథలు రచించారు. నూతక్కి హైస్కూల్ లో జూనియర్ అసిస్టెంట్‌గా ఆమె పనిచేస్తున్నారు. వైకల్యాన్ని జయించి తన ప్రతిభతో యువతరానికి స్ఫూర్తిగా నిలిచిన సాయిజ్యోతిని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 'మగువ హ్యాండ్లూమ్స్' షోరూమ్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): పాత మంగళగిరి 26వ వార్డులో జగ్గారపు వివేక్ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'మగువ హ్యాండ్లూమ్స్ షోరూమ్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి షోరూమ్‌ను మంత్రి ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. చేనేత చీరలను కొనుగోలు చేశారు. అనంతరం అందరితో కలిసి మంత్రి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## హజరత్ అలి పీర్ల పంజా, మదర్సాను సందర్శించిన మంత్రి లోకేష్





మంగళగిరి (చైతన్యరథం): పాత మంగళగిరి 26వ వార్డులో పునర్ నిర్మించిన హజరత్ అలి పీర్ల పంజా, మదర్సాను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. హజరత్ అలి పీర్ల పంజా, మదర్సా అభివృద్ధికి మంత్రి లోకేష్ రూ.2.5 లక్షల ఆర్థిక సాయం అందించారు. ముందుగా పీర్ల పంజా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు ముస్లిం మతపెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితో కలిసి ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు హజరత్ అలి కమిటీ అధ్యక్షులు షేక్ సుభాని, షేక్ రఫి, షేక్ జాని, షేక్ సాదిక్, షేక్ మహ్మద్ అలీ, షేక్ ఆషిక్, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.













## మంగళగిరి ప్రీమియర్ లీగ్‌లో

# మంత్రి నారా లోకేష్ సందడి

**- బోగి ఎస్టేట్స్‌లో క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించిన మంత్రి**

మంగళగిరి (చైతన్యరథం): తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరి బైపాస్ రోడ్డులోని నారా లోకేష్ క్రీడాప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ పోటీల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందడి చేశారు. ముందుగా బోగి ఎస్టేట్స్‌కు చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎంపీఎల్-4లో భాగంగా 27వ రోజు, మూడో రౌండ్ ఆఖరి మ్యాచ్‌లో వల్ల భనేని వెంకట్రావ్ యూత్, విక్కీ 11 జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ టాస్ వేశారు. కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను మంత్రి ఉత్సాహపరిచారు. వల్లభనేని వెంకట్రావ్ యూత్ జట్టు టాస్ నెగ్గి బ్యాటింగ్‌ను ఎంచుకుంది. అనంతరం ఇరు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్‌ను మంత్రి లోకేష్ వీక్షించారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.









# బడి పిల్లల కంటి రక్షణ భేష్!

- **రాష్ట్ర ఆరోగ్య శాఖకు జాతీయ స్థాయి గుర్తింపు**
- **లక్ష్యాన్ని 90 వేల నుంచి 2.50 లక్షల విద్యార్థులకు పెంచిన కేంద్రం**
- **అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు, కంటి అద్దాల పంపిణీలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ గత రెండు సంవత్సరాలుగా అమలు చేస్తున్న విధానాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. 2024-25, 2025-26 విద్యా సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపుతున్న చొరవ ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలుస్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ (జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం)తాజా నివేదికలో ప్రశంసించింది. రాష్ట్రంలో అమలవుతున్న ఉత్తమ విధానాల(బెస్ట్ ప్రాక్టీసెస్)ను ఇతర రాష్ట్రాల్లో కూడా అమలుచేసేందుకు త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తామని కేంద్రం వెల్లడించింది.

ఈ నేపథ్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్రానికి కేటాయించిన కంటి అద్దాల పంపిణీ వార్షిక లక్ష్యాన్ని 90 వేల నుంచి ఏకంగా 2.50 లక్షలకు కేంద్రం పెంచడం విశేషం. రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు లభించడంపై అధికారులను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని ఇకమీదట కూడా కొనసాగిశీ చాలని మంత్రి పిలుపునిచ్చారని వైద్య, ఆరోగ్య శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది.

### కంటి పరీక్షలు, అద్దాల పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక

జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నారు. సంబంధించిన వ్యయంగా రూ.3 కోట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరిస్తున్నాయి. ప్రతి కంటి అద్దానికి గరిష్ఠంగా రూ.280 వరకు వ్యయం అవుతోంది.

ఆరు నుంచి పద్దెనిమిది ఏళ్లలోపు వయస్సు గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పారా మెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్లు / పారా మెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ల ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది జూలై నుంచి నవంబర్ వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయి. 6/12 కంటే తక్కువ కంటి చూపు ఉన్న విద్యార్థుల్లో 90 వేల మందికి కంటి అద్దాలు అందజేయాలన్న లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిర్దేశించింది. ప్రాంతాల వారీ పరిస్థితులు, విద్యార్థుల ఆర్థిక నేపథ్యం ఆధారంగా పాఠశాలలను ఎంపిక చేసి పరీక్షలు నిర్వహిస్తున్నారు.

### కంటి అద్దాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ

ప్రతి ఏడాది నవంబర్ నెలలో కంటి పరీక్షలు పూర్తయిన వెంటనే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంఘం ద్వారా ఓపెన్ టెండర్ విధానంలో కంటి అద్దాల సరఫరా సంస్థలను ఎంపిక చేస్తున్నారు. ఫిబ్రవరి నెలలోపు కంటి అద్దాల పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. టెండర్ల ద్వారా ఎంపికైన సంస్థలు సరఫరా చేసే కంటి అద్దాల నాణ్యతను 'లెన్సో మీటర్ల ద్వారా పరీక్షిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని అద్దాలను తిరస్కరించి, ప్రత్యామ్నాయంగా నాణ్యమైన అద్దాలను సరఫరా చేయిస్తున్నట్లు అంధత్వ నివారణ కార్యక్రమ రాష్ట్ర సమన్వయకర్త, సంయుక్త సంచాలకులు డాక్టర్ సునీల్ కుమార్ నాయక్ తెలిపారు. జిల్లాల వారీగా పరీక్షల పురోగతి, సిబ్బంది నియామకం, టెండర్ల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయడంపై నిరంతర సమీక్షలు నిర్వహించడంతో ఆశించిన ఫలితాలు సాధ్యమవుతున్నాయని వెల్లడించారు.

రాష్ట్రంలో కంటి పరీక్షలు, కంటి అద్దాల పంపిణీ



పురోగతి సంతృప్తికరంగా ఉండటంతో 90 వేలకు బదులు 2026--27 విద్యా సంవత్సరానికి 2.50 లక్షల మంది విద్యార్థులకు కంటి అద్దాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. దీనివల్ల సుమారు రూ.7.70 కోట్ల వరకు వ్యయమవుతుంది.

### ఎన్జీఓల చేయూత

2024-25 సంవత్సరానికి 90 వేల మందికి కంటి అద్దాలు పంపిణీ చేయాలన్న లక్ష్యానికి గాను 1,89,102 మందికి అద్దాలు అందించారు. 2025--26 సంవత్సరానికి ఇప్పటివరకు 94,689 మందికి కంటి అద్దాలు పంపిణీచేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సంఖ్య ఇంకా పెరగనుంది. లక్ష్యానికి మించి విద్యార్థులకు సేవలు అందించేందుకు సేవా సంస్థలు కూడా ముందుకు రావడం విశేషం.



## నారావారిపల్లెలో
# సంక్రాంతి సంబరాలు

- గ్రామదేవత దొడ్డి గంగమ్మ, కులదేవత నాగాలమ్మకు ప్రత్యేక పూజలు
- కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న మంత్రి నారా లోకేష్

నారావారిపల్లె (చైతన్యరథం): సీఎం చంద్రబాబునాయుడు.. కుటుంబ సభ్యులతో కలిసి నారావారిపల్లెలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముందుగా నారావారిపల్లెలోని నివాసంలో టీటీడీ వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. గ్రామదేవత దొడ్డి గంగమ్మ, కులదేవత నాగాలమ్మ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో తాతయ్య, నాయనమ్మ ఖర్జూరపునాయుడు, అమ్మణమ్మ, బాబాయి నారా రామ్మూర్తినాయుడు సమాధుల వద్ద పూలు ఉంచి మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని ఎన్టీఆర్, బసవతారకమ్మ విగ్రహాలకు పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నారా, నందమూరి కుటుంబ సభ్యులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.











# గిరిజనంతో హోంమంత్రి అనిత సంక్రాంతి సంబరాలు

- అణుకు గిరిజన గ్రామంలో పర్యటన
- గిరిజనులతో కలిసి కుటుంబ సమేతంగా సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి
- అణుకు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ
- రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన అణుకు వాసులు



కోటవురట్ల (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం గొట్టివాడ శివారు మారుమూల గిరిజన గ్రామమైన అణుకులో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రికి సంప్రదాయ పద్ధతుల్లో ఘన స్వాగతం పలికారు. అణుకులోని పరిదేశమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి అనిత, అనంతరం సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా గిరిజనులతో కలిసి కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్నారు. గిరిజనులతో ఎంతో ఆత్మీయంగా మమేకమై పండుగ ఆనందాన్ని పంచుకున్నారు."అనితమ్మ మా గుండె", "అనితమ్మ మా గ్రామానికి రావడం మాకు పెద్ద పండుగ" అంటూ అణుకు వాసులు మంత్రిపై తమ ప్రేమాభిమానాలను చూపించారు. గతంలో రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ప్రాణాలు కోల్పోయామని పేర్కొంటూ, రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన మంత్రి అనిత, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్నారులతో ముచ్చటించి, వారికి పుస్తకాలు పంపిణీ చేయగా, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. మంత్రి స్వయంగా భోజనాలు వడ్డించి, గిరిజనులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కుమారుడు నిఖిల్, కుమార్తె రేష్మిత శ్రీ కూడా పాల్గొన్నారు. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీ షర్ట్లను మంత్రి కుమారుడు నిఖిల్ అందజేశారు. మంత్రికి గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను బహూకరించారు. అణుకు చిన్నారుల డ్యాన్స్ కార్యక్రమాన్ని మంత్రి అభినందించగా, యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు.

ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ మీతో కలిసి ప్రశాంతంగా పండుగ చేసుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చానని, మీ అందరితో కలిసి పండుగ జరుపుకోవడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. అణుకు గ్రామానికి ఏం కావాలో అన్నీ చేస్తానని చెప్పారు. రోడ్డు మంజూరు ఆర్డర్ కాపీతోనే వచ్చానన్నారు. మీ పిల్లలు చక్కగా చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. 2014 నుంచి 2019 వరకు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అణుకు గ్రామంలో రేషన్ డిపో, త్వరలో సెల్ టవర్ నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామంలో ఇంటర్, డిగ్రీ వరకు చదువుకున్న 20 మంది పిల్లలు ఉన్నారని, అందులో ఇద్దరు బాలికలు డిగ్రీ చదవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా అణుకులో ప్రతి ఇంటికి ఒక బాత్‌రూమ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు.

## జగ్గన్నతోట ప్రభల తీర్థం..
# ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక



- భక్తిశ్రద్ధలతో ప్రభల తీర్థంలో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్
- 11 గ్రామాల నుంచి తరలివచ్చిన ఏకాదశ రుద్రుల ప్రభలు
- లక్షలాదిగా హాజరై తిలకించిన భక్తజనం
- రాష్ట్ర పండుగ హోదాతో విస్తృత ఏర్పాట్లు చేసిన అధికారులు

అంబాజీపేట (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగ్గన్నతోట ప్రభల తీర్థం ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సాంస్కృతిక వారసత్వానికి నిలువెత్తు నిదర్శనమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ ప్రభల తీర్థం భక్తులను ఏకతాటిపై నిలబెట్టి, సమాజంలో ఐక్యత, సద్భావనలను పెంపొందిస్తోందని మంత్రి తెలిపారు. డా బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం జగ్గన్నతోటలో నిర్వహించిన ప్రభల తీర్థ కార్యక్రమాల్లో ఎంపీ సానా సతీష్‌తో కలిసి మంత్రి సుభాష్ స్వయంగా పాల్గొని, ప్రభలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. 400 సంవత్సరాల పురాతన ప్రభల తీర్థం ద్వారా గ్రామీణ సంప్రదాయాలు, జానపద కళలు సజీవంగా కొనసాగుతున్నాయని, యువత ఈ సంప్రదాయాలను కాపాడుకోవాలని మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. ఇటువంటి పుణ్యక్షేత్రాలు, ఉత్సవాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని, ప్రభల తీర్థం ప్రభుత్వ పండుగగా గుర్తించామని, ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ప్రభుత్వ విప్ కొత్తపల్లి జానకిరామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా టిడిపి అధ్యక్షుడు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పుత్తూరు రామరాజు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బ్రాహ్మణ, పురోహితుల సంఘం జిల్లా అధ్యక్షులు గణేష్ శర్మ, వాసంశెట్టి చినబాబు, గుబ్బల రాజేష్, గుత్తుల వాసు, చెల్లుబోయిన వాసు తదితరులు పాల్గొన్నారు.

### జగ్గన్న తోట ప్రభల తీర్థం విశిష్టత

జగ్గన్నతోటలో జరిగే ఏకాదశ రుద్రుల ఉత్సవం కోనసీమలోని ముఖ్యమైన సంప్రదాయం, ఇక్కడ శివుని 11 అవతారాలైన విశ్వేశ్వరుడు, మహాదేవుడు, త్ర్యంబకుడు, త్రిపురాంతకుడు, త్రికాగ్నికాలుడు, కాలాగ్నిరుద్రుడు, నీలకంఠుడు, మృత్యుంజయుడు, సర్వేశ్వరుడు, సదాశివుడు, శ్రీమన్మహాదేవుడు (లేదా వీరభద్రుడు, శర్వుడు, గిరీశుడు వంటి పేర్లు) ఒక్కచోట కొలువై పూజలందుకుంటారు. ముఖ్యంగా సంక్రాంతి, కనుమ రోజున జరిగే ఈ ఉత్సవం అత్యంత ప్రాచీనమైనది. ఏపీ ప్రభుత్వం ఈ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఈసారి మరింత ఘనంగా నిర్వహిస్తున్నారు. సుమారు 450 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సంప్రదాయ ఉత్సవంలో ఏకాదశ రుద్రుల ప్రభలు 11 గ్రామాల నుంచి ఊరేగింపుగా జగ్గన్నతోటకు తరలివచ్చాయి.

ఈ ఏకాదశ రుద్రులు ఒకేచోట కొలువై ఉండే అరుదైన, పవిత్రమైన ప్రదేశం కోనసీమలోని జగ్గన్నతోట. సంక్రాంతి, కనుమ రోజున జరిగే "ప్రభల తీర్థం"లో భాగంగా ఈ రుద్రుల సమాగమం జరుగుతుంది. ఇది 400 సంవత్సరాల చరిత్ర కలిగిన ఒక పెద్ద ఉత్సవం. వేలాది మంది భక్తులు ఈ ఉత్సవానికి హాజరై, శివుని వివిధ రూపాలను దర్శించుకుంటారు.

ముఖ్యంగా గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం నుంచి కౌశిక నదిని దాటుకుంటూ గ్రామస్తులు ప్రభలను తీసుకురావడం ఈ ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణ అని చెప్పుకోవాలి. వ్యాఘ్రేశ్వరం, కె.పెదపూడి, ఇరుసుమండ, వక్కలంక వంటి గ్రామాల నుంచి కూడా ప్రభలు ఊరేగింపుగా తరలివచ్చాయి. లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు తరలివచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం,స్థానిక అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ప్రభల ఉత్సవానికి ఈ ఏడాది సుమారు 5 లక్షల మంది భక్తులు హాజరయ్యారని అధికారులు అంచనా వేస్తున్నారు. జగ్గన్నతోటకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. వాహనాల దారి మళ్లింపు చేపట్టారు. భక్తులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించారు. అలాగే ప్రభల ఉత్సవంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా వైద్య సిబ్బందిని కూడా ఉంచారు. ప్రభుత్వం ఇచ్చిన రాష్ట్ర పండుగ హోదాతో జగ్గన్నపేట ప్రభల ఉత్సవం ఇకపై ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశం ఉందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

## సంక్రాంతి రోజున పొలం పనుల్లో మంత్రి రామానాయుడు



పాలకొల్లు(చైతన్యరథం): సంక్రాంతి పర్వదినాన రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు స్వగ్రామంలో వ్యవసాయ పనుల్లో పాల్గొన్నారు. సంక్రాంతి అంటే సిరులు పండించే రైతుల పండుగ. అటువంటి పవిత్రమైన సంక్రాంతి పర్వదినాన పని ఒత్తిడి లేకపోవడంతో స్వగ్రామం ఆగర్తిపాలెం గ్రామంలోని తన సొంత వరి చేనులోకి దిగిన మంత్రి రామానాయుడు.. వ్యవసాయ కార్మికులతో కలిసి పొలం పనుల్లో స్వయంగా పాల్గొన్నారు. సొంత వరి పంట మరింత పరిపుష్టిగా ఎదగాలనే సంకల్పంతో చేనులో ఎరువులు జల్లారు. రైతులతో కలిసి చెమటోడ్చుతూ పనిచేయడం ద్వారా సంక్రాంతి పండుగ నిజమైన స్ఫూర్తిని చాటిచెప్పారు. ఈసందర్భంగా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వ్యవసాయ పనుల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని, అపారమైన ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రైతు జీవితం, భూమి సారం, రాష్ట్ర అభివృద్ధి ఇవన్నీ ఒకే దిశగా సాగుతున్న ఈ క్షణం తనకు మరపురాని అనుభూతిని కలిగించిందన్నారు. రైతు పండుగకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి రోజున మంత్రి స్వయంగా చేనులోకి దిగడం స్థానిక రైతుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రభుత్వం రైతుల పట్ల ఎంతటి నిబద్ధతతో ఉందో ఈ ఘటన స్పష్టంగా తెలియచెప్పిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

### రాజధాని అమరావతిలో
## శరవేగంగా అమరజీవి మెమోరియల్, విగ్రహ పనులు

అమరావతి (చైతన్యరథం): అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాల సందర్భంగా మార్చి 16న విగ్రహ ఆవిష్కరణే లక్ష్యంగా రాజధాని అమరావతిలో శరవేగంగా మెమోరియల్ భవనం, విగ్రహ పనులు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్‌కు కేటాయించిన 6.8ఎకరాల స్థలంలో శంకుస్థాపన చేసిన రోజు నుండి వేగంగా పనులు జరుగుతున్నాయి. నేలమట్టం నుండి 18అడుగుల లోతుగా తవ్వి 58 అడుగుల విగ్రహానికి సరిపడిన విధంగా ఎంతో బలమైన ఏనుగు పాదాల వంటి పిల్లర్లను 18 అడుగుల లోతు నుండి నిర్మించుకుంటూ నేలమట్టం నుండి 8 అడుగులపై వరకు నిర్మించి ఇప్పుడు సంక్రాంతి పండుగ రోజు రాత్రి గ్రేడ్



స్లాబ్‌ను పూర్తి చేశారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు 58అడుగుల కాంస్య విగ్రహం పాదాలపై భాగం వరకు పూర్తి చేసినట్టు అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దూండి రాకేష్ తెలిపారు.





# రేపు సీఎం, డిప్యూటీ సీఎంల రాక..

## ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ జిల్లా అధికారులు, టీడీపీ జిల్లా అధ్యక్షులు

కాకినాడ, (చైతన్యరథం): కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు కానున్న 'ఏఎం గ్రీన్ అమోనియా (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి సర్వం సిద్ధమయింది. సుమారు రూ. 13 వేల కోట్ల పెట్టుబడితో నెలకొల్పుతున్న ఈ గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత గ్రీన్ అమోనియా పరిశ్రమ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో, శుక్రవారం ఉదయం ప్లాంట్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను సీఎం పర్యటనల కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్



కుమార్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌లు కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాయకులు అధికారులు ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రోజెక్ట్ హెడ్ సీహెచ్. శ్రీనివాసరావు, కాకినాడ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస నాయుడు, శంకుస్థాపన కార్యక్రమ సమన్వయకర్త వి.నాగవర్ధన్ తదితరులతో మాట్లాడి ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన కావడంతో ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు అత్యంత పటిష్టంగా ఉండాలని ప్లాంట్ యాజమాన్యానికి సంబంధిత అధికారులకు సూచించారు.



## క్రీడాకారులకు బహుమతుల పంపిణీ

విజయనగరం, (చైతన్యరథం): ఎచ్చెర్ల నియోజవర్గం, రణస్థలం పంచాయతీలో సంక్రాతి పండుగని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. పార్లమెంట్ సభ్యు కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్య అథితిగా స్థానిక శాసనసభ్యుడు నడికుదిటి ఈశ్వరరావు, ముఖ్యనాయకులతో కలిసి పాల్గోన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం శివాలయం నుంచి వాటర్ ట్యాంక్ వరకు సీసీ రోడ్డు ప్రారంభించారు. బస్ స్టాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.




## నిబద్ధతకు నిలువుటద్దం మాజీమంత్రి అప్పల సూర్యనారాయణ

### నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం

శ్రీకాకుళం, (చైతన్యరథం): మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు గుండ అప్పల సూర్యనారాయణ అకాల మరణం పట్ల ఇచ్ఛాపురం శాసనసభ్యులడు డాక్టర్‌బెందాళం అశోక్ బాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను అరసవల్లిలోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. కుటుంబ సభ్యులకు శ్రీకాకుళం జిల్లాలో ..అందరికీ అమ్మ అని పిలిపించుకునే. గుండ లక్ష్మీదేవమ్మ కి వ్యక్తిగతంగా..ఓదార్పుతో ధైర్యాన్ని.. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అప్పలసూర్యనారాయణ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ నివాళులు అర్పించాను. విలువలు, నిజాయితీ, క్రమశిక్షణతో గుండ అప్పల సూర్యనారాయణ నాయకత్వం ఎప్పుడూ ప్రేరణ అందిస్తుంది. తెలుగుదేశం పార్టీలో ముక్కుసూటి మనస్తత్వం పార్టీ నిబద్ధత అంకితభావం, పార్టీకి సిద్ధాంతాలు... ఆయన వ్యక్తిత్వం... శ్రీకాకుళం అభివృద్ధి పట్ల ఆయన ఆలోచనలు ఎప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.









# ఘనంగా రథోత్సవం

రోలుగుంట, (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో మకర జ్యోతి ఉత్సవాలు ముగిశాయి. స్థానిక ఐదు రోడ్ల కూడలి నుంచి కృష్ణ బజార్, వెంకటేశ్వర స్వామి ఆలయం మీదుగా రథోత్సవం సాగింది. ఈసందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సినీ-సంగీత దర్శకుడు కోటి, అనకాపల్లి ఎంపీ రమేష్ హాజరయ్యారు.

**జీవన సాఫల్య పురస్కారం**

ఆ తర్వాత ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడుకి ఆంధ్ర సారస్వత పరిషత్తు. ఎన్టీఆర్ జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మూడో తెలుగు మహాసభల తీర్మానాల ప్రతులను అయ్యన్నపాత్రుడుకి అందజేశారు. సంగీత దర్శకుడు కోటి తన పాటలతో అలరించారు. ఈ పురస్కార ప్రదానం కార్యక్రమంలో పలువురు స్థానిక ఐఏఎస్, ఐపీఎస్ లు, యూపీ ఆడిషనల్ డీజీ కిల్లాడ సత్యనారాయణ, సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ భరద్వాజ్, పరిషత్తు సభ్యులతోపాటు పలువురు పాల్గొన్నారు.



# వైభవంగా సంక్రాంతి ప్రభల ఉత్సవాలు

అంబాజీపేట, (చైతన్యరథం): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి ప్రభల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. 476 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్న జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని వీక్షించేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివస్తున్నారు. జిల్లాలోని అంబాజీపేట, అయినవిల్లి, అమలాపురం గ్రామీణ మండలాలకు చెందిన 11 ఏకాదశరుద్ర ప్రభలను ఇక్కడికి తీసుకొస్తున్నారు. గ్రామాల్లో ముహూర్తం నిర్ణయించి ఊరేగిస్తున్నారు. జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన విషయం తెలిసిందే. ఏటా కనుమ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రభలను కొలువుదీర్చుతారు. అక్కడ భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆయా గ్రామాలకు తరలివెళతాయి. వీటిల్లో టన్నులకొద్దీ బరువుండే గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం ప్రభలను స్థానిక ఎగువకౌశిక నదిని దాటించి యువకులు భుజాలపై మోసుకుని జగ్గన్నతోటకు తీసుకొస్తారు. ఈ సన్నివేశాన్ని చూసేందుకు జనం తరలివస్తారు. మిగతా వాటిని రోడ్డు మార్గంలో తీసుకొస్తారు. ఈ ఉత్సవం బందోబస్తులో 300కు పైగా పోలీసు సిబ్బంది పాల్గొంటున్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నారు.



# పారిశుధ్య కార్మికుల నిజాయితీ

విశాఖపట్టణం, (చైతన్యరథం): మధురవాడ జీవీఎంసీ పారిశుధ్య కార్మికులు నిజాయతీ చాటుకున్నారు. రోడ్డుపై తమకు దొరికిన బంగారాన్ని బాధితులకు అప్పగించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... విశాఖలోని మధురవాడ పరిధి పీఎం పాలెంలో పారిశుధ్య కార్మికులు ఆరుణ, రాము, స్వచ్ఛ వాహనం డ్రైవర్ ప్రసాద్ బుధవారం ఉదయం విధులు నిర్వహించారు. ఆ సమయంలో రోడ్డుపై రూ. లక్షల విలువైన సుమారు 4.5 తులాల రెండు బంగారు నెక్లెస్లు వారి కంటపడ్డాయి. దీంతో వారు ఈ విషయాన్ని సూపర్వైజర్ అప్పలరాజు, 7వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ కు తెలియజేశారు. అనంతరం వారంతా గ్రామంలో ఆరా తీశారు. ఈ క్రమంలో సీఎం పాలెంలోని రాజగోపాల్ రెసిడెన్సీలో ఉంటున్న కె. రామచంద్రరావు, సౌమ్యకి చెందినవిగా తెలుసుకున్నారు. గురువారం ఉదయం పారిశుధ్య అధికారుల సమక్షంలో బంగారు ఆభరణాలను వారికి అప్పగించారు. మానవత్వం చాటుకున్న కార్మికులు, ఉద్యోగులను బాధితులతో పాటు గ్రామస్థులు అభినందించారు.



# అనాదిగా వస్తున్న ఆచారం

## రాష్ట్ర పండుగగా కోనసీమ ప్రభల ఉత్సవానికి గుర్తింపు

అంబాజీపేట, (చైతన్యరథం): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో జాతీయ స్థాయిలో ప్రసిద్ధిగాంచిన ప్రభల తీర్థం ఘనంగా జరిగింది. కోనసీమ జిల్లా వ్యాప్తంగా ప్రభల తీర్థం ఘనంగా నిర్వహిస్తారు. అంబాజీపేట మండలం జగ్గన్నతోట ప్రభల తీర్థం ప్రాచీన సంప్రదాయం. 476 ఏళ్లుగా ఈ తీర్థాన్ని ఏటా సంక్రాంతి పండుగలో కనుమ రోజు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఉత్సవాలు చూసేందుకు లక్షలాదిగా జనం తరలి వచ్చారు. ఏకాదశ రుద్రులు 11 గ్రామాల నుంచి బయలుదేరి జగ్గన్నతోటలో ఆ రోజు కొలువుదీరతారు. వారు అక్కడ ప్రజాక్షేమం కోసం చర్చించుకుంటారనేది కోనసీమ వాసుల నమ్మకం. ఈ ఏడాది జగ్గన్న తోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించడం విశేషం. ఆ మేరకు కోనసీమ జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ముసలపల్లి భోగేశ్వర స్వామి ప్రభతొలిగా జగ్గన్నతోటకు చేరింది. చివరగా గంగలకుర్రు అగ్రహారం వీరేశ్వర స్వామి ప్రభ ఎగువ కౌశకినది దాటుకుంటూ తోటలోకి వచ్చింది. ఈ దృశ్యాలు భక్తుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. కోనసీమలో 160 చోట్ల ప్రభల తీర్థాలు వైభవంగా జరిగాయి. కొత్తపేటలో భారీ బాణసంచా మధ్య ప్రభల ఉత్సవం నిర్వహించారు. అంబాజీపేట ప్రభల తీర్థానికి 300 మందికి పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.







# హుషారుగా కొత్తపేట ప్రీమియర్ లీగ్ సీజన్-8 బహుమతుల ప్రదానం

దుత్తలూరు, (చైతన్యరథం): దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామంలో నిర్వహించిన కొత్తపేట ప్రీమియర్ లీగ్ -- సీజన్ 8 క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు యువతతో కలిసి ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతను మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో సరదాగా క్రికెట్ ఆడి అందరినీ ఆకట్టుకున్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో, స్నేహభావాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే గారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి

### కార్యక్రమంలో పాల్గొన్న దుత్తలూరు ఎమ్మెల్యే కాకర్ల సురేష్



టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే, ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన యువత వ్యాపార, ఉద్యోగ నిమిత్తం బయట ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ, సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు తిరిగి వచ్చి గ్రామ సమస్యలను తెలుసుకుంటూ, వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న తీరును ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా ప్రశంసించారు. గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, వారి ఐక్యత మరియు సేవాభావం భవిష్యత్తులో గ్రామాలకు మరింత వెలుగును తీసుకువస్తుందని అభినందనలు తెలియజేశారు.

# సీనియర్ నేత జాకీర్ మృతి టీడీపీకి తీరని లోటు

నెల్లూరు, (చైతన్యరథం): టీడీపీ సీనియర్ నాయకులు జాకిర్ మృతి పట్ల మంత్రి పొంగూరు నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నెల్లూరు నగరంలోని 42, 43 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జి, పార్టీ సీనియర్ నాయకులు జాకిర్ గారు ఒంగోలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని.. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఆయన్ని ఆస్పత్రికి తరలించి కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ, చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడవడం బాధాకరం అన్నారు.."జాకిర్ పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా డివిజన్ స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం టీడీపీకి స్థానిక ప్రజలకు తీరని లోటన్నారు.. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు. టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, 42, 43 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జ్ జాఫర్ షరీఫ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్న వార్త తను కలిచివేసిందని టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర 42, 43 డివిజన్లతో పాటు మైనారిటీ ప్రభావిత ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం జాఫర్ షరీఫ్ ఎంతో కృషి చేశారన్నారు. వారి ఆకస్మిక మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. జాఫర్ షరీఫ్ ప్రతి రోజు డివిజన్లు (42,43)కలియ తిరుగుతూ కార్పొరేషన్ చేపడుతున్న కార్యక్రమాలతో పాటు నగరంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమం పట్ల స్థానికుల్లో చైతన్యం నింపేవారన్నారు. ఎంతో చురుకుగా, ఉత్సాహంగా ఉండే జాఫర్ షరీఫ్ ఇక లేరన్న వార్త బాధిస్తోందన్నారు. జాకీర్ ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీ కే కాదని వ్యక్తిగతంగా తనకు కూడా తీరని లోటని నివాళులర్పించారు. సుదీర్ఘ రాజకీయ భవిష్యత్తు ఉన్న జాఫర్ షరీఫ్ అర్ధాంతరంగా తనువు చాలించడం విచారకరమన్నారు. జాఫర్ షరీఫ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారికి జన్నత్(స్వర్గ) ప్రాప్తి కలిగించాలని అల్లాహ్ ను ప్రార్థిస్తున్నానని, వారి కుటుంబసభ్యుల పట్ల నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , నెల్లూరు సిటీ 42 డ 43వ డివిజన్ల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్ జాఫర్ షరీఫ్ జాకిర్ మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి వెల్లడించారు. శుక్రవారం తెల్లవారు జామున ఒంగోలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, హాస్పటల్ చికిత్స పొందుతూ కన్నుమూశారని తెలిపారు. జాకిర్ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. నిత్యం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తూ, రాజకీయంగా ఎదుగుతున్న సమయంలో ఈ విధంగా జరగడం దురదృష్టకరమన్నారు. లి జాకిర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని,వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటూ, వారు మృతికి సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానన్నారు.







# అనాథాశ్రమంలో మంత్రి సవిత పుట్టిన రోజు వేడుకలు పాల్గొన్న కుటుంబ సభ్యులు



హిందూపురం, (చైతన్యరథం): హిందూపూర్‌లోని సత్యసాయి అనాథ ఆశ్రమం 'ప్రేమ్ సదనంలో మంత్రి సవిత జన్మదిన సందర్భంగా ఘనంగా నిర్వహించారు. గత దాదాపు పదిహేనేళ్లుగా మంత్రి సవిత జన్మదిన సందర్భంగా ఆశ్రమంలోని పిల్లలకు నూతన వస్త్రాలు, నోటుబుక్స్, పెన్నులు అందించడంతో పాటు ధన సహాయం చేస్తూ వస్తున్నారు. ఈ సంవత్సరం కూడా సవితమ్మ భర్త వెంకటేశ్వర రావు, కుమారుడు జగదీష్ పిల్లలతో కలిసి ఆత్మీయంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథ ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు నూతన వస్త్రాలతో అందించి ఆశ్రమం అభివృద్ధి కోసం 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన భర్త వెంకటేశ్వరరావు , కుమారుడు జగదీశ్ సాయి. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా గోదాదేవి కళ్యాణం

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతిలో గోదాదేవికల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తితిదే పరిపాలనా భవనం ప్రాంగణంలోని మైదానంలో ఈ వేడుక కనులపండువగా సాగింది. కల్యాణాన్ని వీక్షించిన భక్తులు తన్మయత్వం చెందారు. తొలుత శ్రీకృష్ణస్వామి. శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులను అలంకరించి కల్యాణ వేదికపై వేంచేపు చేశారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు కీర్తనలు ఆలపించారు. అనంతరం తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితుల ఆధ్వర్యంలో శ్రీవిష్వక్సేన -పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణం, రక్షాబంధనం, అగ్నిప్రతిష్ట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గోవింద నామ సంకీర్తనలతో గోదా కల్యాణం ముగిసింది. ఈ సందర్భంగా ఎస్వీ - సంగీత కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన గోదా కల్యాణం నృత్యరూపకం ఆద్యంతం అలరించింది. ఈ - కార్యక్రమంలో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, ఎస్వీ సుబ్బారాయుడు. సీవీఎస్ వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ముగ్గుల పోటీలతో శోభిల్లిన సంక్రాంతి





## సంక్రాంతి సంబరాల్లో సందడి చేసిన మంత్రి నారాయణ సతీమణి, కుమార్తె

నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని 42వ డివిజన్, మన్సూర్ నగర్ ఆర్చి వద్ద సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆయన సతీమణి రమాదేవి, కుమార్తె షరిణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నారాయణ కుటుంబ సభ్యులకు డివిజన్ నాయకులు మరియు మహిళలు గజమాలతో ఘనంగా సత్కరించి, సాదర స్వాగతం పలికారు...తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులను మంత్రి, వారి కుటుంబ సభ్యులు ఆసక్తిగా తిలకించారు.. మహిళల సృజనాత్మకతను వారు ప్రత్యేకంగా అభినందించారు...పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు మంత్రి నారాయణ గారు, రమాదేవి గారు మరియు షరిణి గారు స్వయంగా బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు..?"సంక్రాంతి పండుగ మన తెలుగు సంస్కృతికి చిహ్నం అని మహిళల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఈ సంక్రాంతిని జరుపుకోవలన్నారు..ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో ముస్లింలు ఉన్నప్పటికీ అందరూ కులమతాలకు అతీతంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు..నెల్లూరు నగరం మొత్తం 50 కోట్ల రూపాయలు తో డ్రైనేజీ వ్యవస్థ పునర్నిర్మిస్తున్నామని..కాలువలు మొత్తం కాంక్రీట్‌తో కాలువలు నిర్మిస్తున్నామన్నారు. 2017లో నెల్లూరు నగరానికి వచ్చిన వరదల్లో మన్సూర్ నగర్ మొత్తం మునిగిపోయిందని,భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలియజేశారు.. 42వ డివిజన్లో ముగ్గుల పోటీల నిర్వాహకులను మంత్రి నారాయణ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ తహసిన్,42వ డివిజన్ కార్పొరేటర్ కరీముల్లా, క్లస్టర్ ఇంచార్జి జాకిర్, కో క్లస్టర్ మొయినుద్దీన్, అధ్యక్షులు ఖలీల్, ప్రధాన కార్యదర్శి రఫీ, పార్లిమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంతియాజ్ మైనారిటీ కార్యదర్శి కాలేషా, స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.







## సీఎంను చిప్స్ అడిగిన బాలుడు

**చిరునవ్వులు చిందించిన ఆదిత్యనాథ్**

ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్న ఓ కార్యక్రమంలో సరదా సంఘటన చోటుచేసుకుంది. గోరఖ్‌పూర్‌లోని గోరఖ్‌నాథ్ ఆలయంలో నిర్వహించిన వార్షిక కిచిడీ మేళాలో పాల్గొన్న ఆదిత్యనాథ్ దేవుడికి అక్కడి సంప్రదాయం ప్రకారం కిచిడీని సమర్పించారు. అనంతరం అక్కడి ప్రజలతో ముచ్చటించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న ఓ చిన్నారిని దగ్గరకు పిలిచి మాట్లాడుతూ ఏం కావాలని అడిగారు. వెంటనే ఆ బుడతడు ముఖ్యమంత్రికి దగ్గరగా వెళ్లి చెవిలో చిప్స్ కావాలని అడగడంతో ఆయన చిరునవ్వులు చిందించారు. ఈ సరదా సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

## నగదు అక్రమ చలామణీ కేసులో ఆర్థిక నేరగాడు మహుల్ చోక్సీ కుమారుడు

పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.వేల కోట్లు ఎగవేసి పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీ కేసుపై ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఏనిమిదేళ్లుగా కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు తాజాగా కీలక విషయం వెల్లడించారు. ఈ మనీలాండరింగ్ కేసులో మెహుల్ చోక్సీ కుమారుడు రోహన్ చోక్సీకి కూడా సంబంధం ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఢిల్లీలోని అప్పీలేట్ ట్రైబ్యునల్‌కు వివరాలు వెల్లడించారు. మెహుల్ చోక్సీ డైరెక్ట‌ర్‌గా ఉన్న లస్టర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీలో రోహన్ చోక్సీకి 88,88శాతం వాటా ఉందని, ఈ కం పెనీ నిధులను వారు విదేశాలకు మళ్లించడానికి ఉపయోగించుకున్నారని దర్యాప్తులో తేలినట్లు ఈడీ అధికారులు పేర్కొన్నారు. నగదు అక్రమ చలామణీలో రోహన్ చోక్సీ చురుకుగా పాల్గొన్నట్లు తగిన ఆధారాలు ఉన్నాయన్నారు. దీంతో అతడి ఆస్తులను అటాచ్ చేయడానికి సిద్ధమవుతున్న ట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రోహన్తో పాటు ఇతర కుటుంబసభ్యులను కూడా విచారించడానికి ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ అతడి మేనల్లుడు నీరవ్ మోదీ (కేసులో మరో ప్రధాన నిందితుడు) దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా, బార్బుడాకు వెళ్లగా, నీరవ్ మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. ప్రస్తుతం నీరవ్ లండన్‌లోని జైల్లో ఉన్నాడు. వారిని భారత్‌కు తీసుకురావడానికి విదేశాంగ అధికారులు ఆయా దేశాల అధికారులతో చర్చలు జరుపుతున్నారు.



## ఇజ్రాయేల్‌కు ప్రయాణాలు పెట్టుకోవద్దు

**ఇజ్రాయెల్లో నివసిస్తున్న భారతీయులకు అక్కడి రాయబార కార్యాలయం**

మార్గదర్శకాలను జారీ చేసింది. అక్కడ ప్రస్తుతం నెలకొన్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. ఇజ్రాయెల్ అధికారులు, హోమ్ ఫ్రంట్ కమాండ్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని పేర్కొంది. తదుపరి నోటీసు ఇచ్చేవరకు ఇజ్రాయె ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులకు సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది. ఇరాన్‌లో ఆ దేశ ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారు. అక్కడి పరిస్థితులు రోజురోజుకూ క్షీణిస్తున్నాయి. మరోవైపు ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యలకు దిగే అవకాశమున్న నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో భారత రాయబార కార్యాలయం ఈ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్లో ఉన్న తమ పౌరులు ఆ దేశాన్ని వీడాలని భారత్ సూచించింది. స్వదేశానికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్న వారిని సురక్షితంగా తీసుకురావడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. శుక్రవారం నుంచి ఈ తరలింపు ప్రక్రియను ప్రారంభించే అవకాశాలున్నట్లు విదేశాంగ శాఖ వర్గాల సమాచారం.

# చారిత్రక లక్కుండిలో బయటపడ్డ లంకెబిందెలు

## తవ్వకాలకు ఆదేశించిన కన్నడ ప్రభుత్వం

కర్ణాటకలోని చారిత్రక లక్కుండి గ్రామంలో ఇంటి నిర్మాణ సమయంలో ఇటీవల 634 గ్రాముల బరువున్న ఆ తామ్రపు చెంబులో 466 గ్రాముల బంగారు గాజులు, కడియాలు, గొలుసు, ఉంగరాలు బయటపడ్డాయి. దీంతో ఈ ప్రాంతంలో నిధి కోసం పూర్తి స్థాయిలో తవ్వకాలు చేపట్టాలని కర్ణాటక ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తోంది. శుక్రవారం అక్కడి అధికారులు లక్కుండిలో నిధి కోసం వేట మొదలు పెట్టారు. లక్కుండిలోని కోటే వీరభద్రేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిధుల కోసం పూర్తిస్థాయి తవ్వకాలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో జేసీబీలు, ట్రక్కులు, ట్రాక్టర్లను తరలించామన్నారు.

ఈ ప్రాజెక్టును పర్యాటక శాఖ, పురావస్తు శాఖ, లక్కుండి హెరిటేజ్ డెవలప్మెంట్ అథారిటీ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా చేపడుతున్నాయి. పురాతన కాలంలో లక్కుండిలో బంగారు నాణేలను ముద్రించినట్లు ఆధారాలు ఉన్నాయని పురావస్తు శాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రాంతం చారిత్రాత్మకంగా ఒక సంపన్న కేంద్రంగా ఉండేదని, భూగర్భంలో ఇప్పటికీ అపారమైన సంపద దాగి ఉండొచ్చని అన్నారు.




వాటిని గుర్తించడానికే తవ్వకాలు చేపడుతున్నట్లు వివరించారు. లక్కుండి గ్రామంలో ఇంటి నిర్మాణానికి పునాది తవ్వుతున్న సమయంలో బంగారు నగలున్న తామ్రపు చెంబు ఇటీవల బయటపడింది. దానిని గుర్తించిన 14 ఏళ్ల ప్రజ్వల్ రిత్తి అనే బాలుడు, అతని కుటుంబసభ్యులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చింది. గతంలో రాష్ట్ర కూటులు, చాళుక్యులు, ఇతర రాజులు ఈ ప్రాంతాన్ని పాలించారని, ఇటువంటి చరిత్ర ఉన్న గ్రామంలో నిధులు దొరికినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని పురావస్తు శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం లభ్యమైన ఆభరణాలు 400 ఏళ్ల నాటివి అయ్యుండొచ్చని తెలిపారు.

# ఎవరినైనా విచారిస్తాం: వెల్లడించిన ఏఏఐబీ

## ముమ్మరంగా విమాన ప్రమాద కేసు దర్యాప్తు

అహ్మదాబాద్ విమాన ప్రమాదం కేసులో పైలట్ మేనల్లుడికి 'విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో' సమన్లు జారీ చేయడాన్ని ఖండిస్తూ పైలట్ల సమాఖ్య ఏఏఐబీకి లీగల్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఏఏఐబీ అధికారులు స్పందించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు విషయంలో తాము చట్టప్రకారంగానే వ్యవహరించామన్నారు. ప్రమాదంపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్న సమయంలో వాస్తవాలను తెలుసుకోవడానికి అన్ని విషయాల పైనా దృష్టిపెట్టాల్సి ఉంటుందన్నారు. అందుకు ఎవరినైనా విచారించే అధికారం తమకు ఉందన్నారు. దర్యాప్తునకు ఉపయోగపడతారని



అనిపిస్తే ఎవరినైనా, ఎన్నిసార్లు అయినా పిలుస్తామని వెల్లడించారు. ఇవి వేధింపుల కిందకు రావని స్పష్టం చేశారు. గత ఏడాది జూన్ 12న జరిగిన అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంలో మృతి చెందిన వారిలో కెప్టెన్ సుమిత్ సభర్వాల్, కో-పైలట్ క్లైవ్ కుందర్లు కూడా ఉన్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సుమిత్ మేనల్లుడు కెప్టెన్ వరుణ్ ఆనంద్‌కు ఏఏఐబీ ఇటీవల సమన్లు జారీ చేసింది. జనవరి 15న విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఎయిరిండియాలో పైలట్‌గా పనిచేస్తున్న వరుణ్ ఆనంద్, 'భారత పైలట్ల సమాఖ్య'లో సభ్యుడిగా ఉన్నారు. ఏఏ బీ నోటీసులను పూర్తి అనవసరమైన చర్యగా ఎఫ్ఐపీ పేర్కొంది ప్రమాదంతో ఎలాంటి సంబంధం లేని కెప్టెన్ వరుణ్ ఆనంద్‌ను పిలిపించడం అనవసరమని ఇది వేధింపులకు పాల్పడటం, మానసిక క్షోభకు గురిచేయడమే అవుతుందని పైలట్ల సమాఖ్య ఏఏఐబీకి పంపిన నోటీసులో పేర్కొంది

# 20న బీజేపీ కొత్త సారథి ఎన్నిక

## షెడ్యూల్ ప్రకటించిన రిటర్నింగ్ అధికారి లక్ష్మణ్

భారతీయ జనతా పార్టీకి మరికొన్ని రోజుల్లో కొత్త సారథి రానున్నారు. పార్టీ నూతన అధ్యక్షుడి కోసం ఎన్నిక తేదీని భాజపా శుక్రవారం ప్రకటించింది. ఈ పదవికి జనవరి 18న నామినేషన్లు దాఖలు కానున్నట్లు తెలిపింది. ఆ మరుసటి రోజు జనవరి 20న కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు భాజపా రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. 19వ తేదీ మధ్యాహ్నం 2, 4 గంటల మధ్య అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించవచ్చని లక్ష్మణ్ తెలిపారు. ఆ తర్వాత నామినేషన్ల పరిశీలన చేపడతామన్నారు. అదేరోజు సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నిక అవసరమైతే జనవరి 20న పోలింగ్ నిర్వహించి విజేతను ప్రకటిస్తామన్నారు. ఈ ప్రక్రియంతా భాజపా ప్రధాన కార్యాలయంలో జరగనుంది. ఇటీవల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన 45 ఏళ్ల నితిన్ నబీన్‌నే పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువనాయకత్వాన్ని తయారుచేసుకోవడంలో




భాగంగా నబీన్కు పార్టీ సారథ్య పగ్గాలు అప్పగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. బీహార్‌కు చెందిన నితిన్ నబీన్ సిన్హాను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజిక వర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంక్షుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బీహార్ నుంచి పార్టీలో ఆ స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ గుర్తింపు సాధించారు.

## జస్టిస్ యశ్వంత్‌వర్మకు మళ్లీ చుక్కెదురు

**నోట్ల కట్ట కేసు విచారణ సాగిస్తున్న కోర్టు**

నోట్ల కట్టల కేసులో న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. తనను తొలగించాలని కోరుతూ వచ్చిన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఆమోదించడంతోపాటు తనపై దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ప్యానెల్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈకేసుకు సంబంధించిన తీర్పును జనవరి 8న రిజర్వ్ చేసిన జస్టిస్ దీపాంకర్ దత్తా,జస్టిస్ ఎస్సీ కర్మలతో కూడిన ధర్మాసనం నేడు వెలువరించింది. గతేడాది జస్టిస్ యశ్వంత్ వర్మ ఢిల్లీ హైకోర్టులో సేవలందిస్తున్నప్పుడు తన అధికారిక నివాసంలో పెద్ద ఎత్తున నోట్లకట్టలు అభ్యమయ్యాయి. దానిపై అంతర్గత త్రిసభ్య సంఘం విచారణ జరిపింది. అది ఇచ్చిన నివేదిక నేపథ్యంలో పదవి నుంచి వైదొలగాల్సిందిగా సుప్రీంకోర్టు సూచించింది. ఆయన దానికి అంగీకరించక పోవడంతో పార్లమెంటులో అభిశంసనకు ప్రయత్నాలు జరిగాయి. ఈక్రమంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లిన జస్టిస్ వర్మకు అక్కడ మళ్లీ చుక్కెదురయింది.

## మస్క్ గ్రోక్‌పై ఆష్లీ దావా

# ఆరోపణల నేపథ్యంలో దిద్దుబాటు చర్యలు



సోషల్ మీడియా వేదిక 'గ్రోక్ అసభ్య చిత్రాలను రూపొందిస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా అమెరికా రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లెయిర్ కూడా గ్రోక్లో తన అసభ్య చిత్రాలను కొందరు యూజర్లు సృష్టించినట్లు ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎక్స్ఐ పై న్యాయస్థానంలో దావా వేశారు. తన బిడ్డకు ఎలాన్ మస్క్ తండ్రి అని గతంలో ఆష్లీ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎక్స్ఏఐలోని గ్రోక్.. అసభ్య చిత్రాలను సృష్టిస్తోందని ఆష్లీ ఆరోపించారు. తన అనుమతి లేకుండా ఇప్పటికే డజన్లకొద్దీ అసభ్య, అభ్యంతరకర చిత్రాలను సృష్టించిందన్నారు. ఇటీవల ఓ చిత్రాన్ని ఆ సంస్థ దృష్టికి తీసుకెళ్లానని.. ఆ తర్వాత కూడా అనేక ఇమేజ్‌లు దర్శనమిస్తున్నాయన్నారు. దీంతో న్యూయార్క్ న్యాయస్థానంలో దావా వేసిన ఆమె, సంస్థపై చర్యలు తీసుకోవడంతోపాటు పరిహారాన్ని డిమాండ్ చేసినట్లు సమాచారం. అయితే, దీనిపై ఎక్స్ ఏఐ నుంచి ఇప్పటివరకు ఎటువంటి స్పందన రాలేదు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌పై ఆష్లీ క్లెయిర్ గతంలో సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తమ ఇద్దరికీ పుట్టిన చిన్నారికి తండ్రిగా తన పేరును బయట పెట్టొద్దని మస్క్ తనను కోరినట్లు ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని దాచిపెట్టేందుకు 15 మిలియన్ డాలర్లను మస్క్ ఆఫర్ చేశారని చెప్పారు. మరోవైపు మహిళలు, చిన్నారుల అసభ్య చిత్రాలను గ్రోక్ సృష్టిస్తుందని భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆరోపిస్తున్నాయి. ఇండోనేసియా, మలేసియా దేశాలు ఇప్పటికే గ్రోక్ వినియోగంపై ఆంక్షలు విధించగా.. బ్రిటన్ సహా పలు యూరప్ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో దిద్దుబాటు చర్యలు చేపట్టిన ఎక్స్ గ్రోక్ సాయంతో వ్యక్తుల ఫొటోలను ఇబ్బందికరంగా మార్చే అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఇటీవలే వెల్లడించింది.

# అబద్ధాలు మానుకుంటే మంచిది

## పాకిస్థాన్‌కు భారత్ చురకలు



అంతర్జాతీయ వేదిక మీద భారత్‌పై నిందలు వేయాలని ప్రయత్నించిన పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితి సమావేశంలో జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన దాయాది దేశానికి భారత్ గట్టిగా బుద్ధి చెప్పింది. ఐరాస సమావేశంలో పాకిస్థాన్ శాశ్వత రాయబారి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తగా.. అతడి ఆరోపణలను భారత శాశ్వత మిషన్ కౌన్సిలర్ ఎల్డోస్ మాథ్యూ పున్నూస్ ఖండించారు. తన అసత్య వాదనలు, విభజన వాదనలతో పాక్ అంతర్జాతీయ వేదికలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు. ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటున్నారని తెలిపారు. జమ్మూకశ్మీర్ విషయంలో అనవసరమైన సూచనలు చేయాల్సిన అవసరం పాకిస్థాన్ కు లేదన్నారు. ఈ విషయంలో పాక్ నిరాధారమైన ఆరోపణలు, అబద్ధాలను ప్రచారం చేయకుండా... వాస్తవాలను గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. స్వయం నిర్ణయాధికార హక్కు అనేది ఐక్యరాజ్యసమితి చార్టర్లో పొందుపరిచిన ప్రాథమిక సూత్రమని ఎల్డోస్ మాథ్యూ అన్నారు. అయితే, ప్రజాస్వామ్య దేశాలలో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడానికి ఈ హక్కును దుర్వినియోగం చేయకూడదన్నారు. ప్రపంచ దేశాలలో జరుగుతోన్న హింసపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఘర్షణలు చెలరేగుతోన్న నేపథ్యంలో.. వాటిని ముగించడానికి ఐక్యరాజ్య సమితి సహాయం చేయాలని ప్రపంచం ఆశిస్తోందన్నారు. అయితే ఐరాస తన కీలకమైన విధుల్లో ఉద్దేశపూర్వకంగా జోక్యం చేసుకోకపోవడం వల్ల సమర్థత, చట్టబద్ధత, విశ్వసనీయతకు సంబంధించిన ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ట్రంప్‌నకు వెనుజువెలా నేత నోబెల్ బహుమతి

## అలా కుదరదన్న నోబెల్ ఇన్‌స్టిట్యూట్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనా మచాడో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తన నోబెల్ పురస్కారాన్ని ట్రంప్‌నకు అందజేశారు. తమ దేశ సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషికి గుర్తుగా దీనిని ఇచ్చినట్లు చెప్పారు. వెనెజువెలా భవిష్యత్తు గురించి ఆయనతో చర్చించానని, తమ దేశ ప్రజలు స్వేచ్ఛ కోసం అమెరికా అధ్యక్షుడిపై ఆధారపడొచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరేబియన్లో చమురు ట్యాంకర్లను అమెరికా దళాలు స్వాధీనం చేసుకుంటున్న విషయాన్ని ట్రంప్‌తో చర్చించినట్లు సమాచారం.

### మచాడో అద్భుత మహిళ: ట్రంప్

మచాడోతో భేటీ కావడంపై అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. ఆమె ఇచ్చిన నోబెల్ పురస్కారాన్ని అంగీకరిస్తున్నట్లు తెలిపారు. వచాడోతో సమావేశం కావడం గొప్ప విషయం. ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న అద్భుత మహిళ ఆమె. నేను చేస్తున్న కృషికి గుర్తింపుగా తన నోబెల్ బహుమతిని నాకు అందజేశారు. పరస్పర గౌరవానికి ఇది మంచి సంకేతం. థాంక్యూ మరియా" అని సోషల్ మీడియాలో ట్రంప్ పోస్టు చేశారు.

### నోబెలు అలా ఇవ్వొచ్చా?

తనకు లభించిన శాంతి బహుమతిని అధ్యక్షుడు ట్రంప్‌నకు ఇస్తానని మచాడో చెప్పడంపై నోబెల్ ఇన్ స్టిట్యూట్ ఇటీవల స్పందించింది. ఒకసారి నోబెల్ ప్రకటించిన తర్వాత.. దానిని రద్దు, బదిలీ చేయడం లేదా ఇతరులతో పంచుకోవడం కుదరదని స్పష్టం చేసింది. కమిటీ నిర్ణయమే అంతిమమని, దీనిలో ఎటువంటి మార్పు ఉండబోదని, ఎప్పటికీ ఇదే వర్తిస్తుందని పేర్కొంది. అయినప్పటికీ మచాడో తన నోబెల్ బహుమతిని ట్రంప్‌నకు ఇవ్వడం గమనార్హం. మరోవైపు ఆ మెడల్‌ను ట్రంప్ తన వద్దే ఉంచుకోవాలని భావిస్తున్నట్లు వైట్ హౌస్ అధికారి వెల్లడించినట్లు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి.



## నెతన్యాహుతో పుతిన్ ఫోన్ సంభాషణ

# మధ్యప్రాచ్యంలో పరిస్థితులపై చర్చ

ఇరాన్లో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఫోన్ కాల్‌లో మాట్లాడుకున్నారు. ఇరాన్ సంఘర్షణ నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో పరిస్థితులపై వారు చర్చించుకున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇరాన్ మధ్యవర్తిత్వానికి అవసరమైతే తాము సాయం చేస్తామని నెతన్యాహుకు పుతిన్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇరాన్లో శాంతి భద్రతలను తిరిగి నెలకొల్పడానికి కావాల్సిన దౌత్య ప్రయత్నాలు కూడా చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో గత కొన్ని వారాలుగా ఇరాన్ నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. వీరిని అడ్డుకునే క్రమంలో భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య వెలరేగిన ఘర్షణలు హింసాత్మకంగా మారడంతో వేలాది మంది నిరసనకారులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నిరసనల్లో వేలాదిగా ఆందోళనకారులు మరణించి ఉండొచ్చని అమెరికాకు చెందిన హ్యూమన్ రైట్స్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది.

# ఇరాన్ చెరలో భారత నావికులు

## వెనక్కు తీసుకురావాలని తల్లిదండ్రుల నివేదన



భారత్‌కు చెందిన 16 మంది నావికులు గతనెల ఇరాన్ చెరలో చిక్కుకున్న విషయం తెలిసిందే. వీరిని అక్కడి భద్రతా సిబ్బంది అరెస్టుచేసినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో బాధిత కుటుంబీకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నావికులను సురక్షితంగా వెనక్కి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఈ అంశానికి సంబంధించి ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

యూఏఈలోని దిబ్బా పోర్టు సమీపంలో అంతర్జాతీయ జలాల్లో వెళ్తున్న వాలియంట్ రోడ్ అనే నౌకను ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ గతేడాది డిసెంబర్ 8న వెంబడించారు. ఆనౌకలో 6వేల మెట్రిక్ టన్నుల ఇంధనం స్మగ్లింగ్ చేస్తోందని ఆరోపిస్తూ అందులో ఉన్న సిబ్బందిని నిర్బంధించారు. ఆ సమయంలో నౌకలో 18 మంది నావికులు ఉండగా వారిలో 16 మంది భారతీయులున్నట్లు సమాచారం. వీరిలో పది మందిని జైలుకు తీసుకెళ్లగా మిగతా వారు ఇరాన్ గార్డుల నిఘాలో నౌకలోనే ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా ఆర్పీఎస్ఎల్-లైసెన్స్(భారత్‌తోపాటు విదేశీ నౌకల్లో పని చేసేందుకు ఈ సంస్థలు నియామకాలు చేపట్టే సంస్థలు) ఉన్న నావికులేనని సమాచారం.

ఈ ఘటనకు సంబంధించి నౌక కెప్టెన్ నుంచి కుటుంబీకులకు అత్యవసర సందేశం అందింది. ఇందులో ఖేతన్ మెహతా అనే ఇంజినీర్ తల్లిదండ్రులు భారత్లో మీడియాతో మాట్లాడుతూ ఇరాన్ ప్రభుత్వంతో చర్చించి తమ వారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని విజ్ఞప్తిచేశారు. అంతలోపువారికి వైద్య,న్యాయ, ఆర్థికసాయం అందించేలా ఇరాన్‌లోని భారత కాన్సులేట్‌ను ఆదేశించాలని కోరుతూ బాధిత కుటుంబీకులు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. ఈ అంశానికి సంబంధించి స్టేటస్ రిపోర్టును అందజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది.

# హెనిల్ పటేల్ బౌలింగ్ మెరుపులు

## - ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ మ్యాచ్‌లో అమెరికాపై భారత్ విజయం

ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ 2026ను ఐదుసార్లు ఛాంపియన్ భారత్ ఘనంగా ఆరంభించింది. గురువారం బులవాయో వేదికగా అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో యువ భారత జట్టు విజయం సాధించింది. ఈ విజయంలో పేసర్ హెనిల్ పటేల్ కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో హెనిల్ పటేల్ తన సంచలన బౌలింగ్‌తో అమెరికాను కుప్పకూల్చాడు. ఫలితంగా తొలుత బ్యాటింగ్ చేసిన అమెరికా కేవలం 107 పరుగులకే ఆలౌట్ అయింది. వర్షం అంతరాయంతో భారత లక్ష్యాన్ని 17. 2 ఓవర్లలో 96 పరుగులుగా నిర్ణయించగా ఈ లక్ష్యాన్ని భారత్ నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే (18), వైభవ్ సూర్యవంశీ (2) నిరాశ పరిచినా వికెట్ కీపర్ అభిజ్ఞాన్ కుండు (42) రాణించాడు.


హెనిల్ పటేల్ తన మొదటి ఓవర్ లోనే ఓపెనర్ అమరీందర్ గిల్‌ను ఔట్ చేశాడు. మొత్తంగా హెనిల్ 7 ఓవర్లలో కేవలం 16 పరుగులే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఈ మెగా



టోర్నీ చరిత్రలో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసిన మూడో భారత బౌలర్‌గా హెనిల్ నిలిచాడు. ఫిబ్రవరి 28, 2007 న గుజరాత్‌లోని వల్సాడ్‌లో జన్మించిన హెనిల్ తండ్రి ప్రోత్సాహంతో చిన్నతనంలోనే క్రికెట్ వైపు అడుగులు వేశాడు. అతడు అహ్మదాబాద్ లోని ఓ అకాడమీలో క్రికెట్ నేర్చుకుని ఆ తర్వాత స్థానిక టోర్నీల్లో రాణించి గుజరాత్ అండర్-19 సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. గుజరాత్ అండర్-19, అండర్-23 జట్ల తరపున నిలకడడంతో రాణించడంతో ఇండియా-ఎ అండర్ 19 జట్టుకు అతడు ఎంపికయ్యాడు. అక్కడ కూడా మెరుగైన ప్రదర్శన చేయడంతో అండర్-19 ప్రపంచకప్ ప్రధాన జట్టులో చోటు దక్కించుకున్నాడు. తన తొలి వరల్డ్‌కప్ మ్యాచ్‌లోనే హెనిల్ సత్తాచాటాడు. కేవలం 18ఏళ్ల వయసు లోనే బుమ్రా వంటి దిగ్గజాల వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నట్లు కనిపిస్తున్న ఈ యువ సంచలనం త్వరలోనే సీనియర్ జట్టుకు ఆడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హెనిల్ ఇప్పటివరకు భారత్ తరపున 3 యూత్ టెస్టులు, 12 యూత్ వన్డేలు ఆడి మొత్తం 28 వికెట్లు పడగొట్టాడు. గత నెలలో జరిగిన అండర్-19 ఆసియా కప్ లోనూ 4 మ్యాచ్లో 5 వికెట్లు తీసి సత్తా చాటాడు.

# పంతం నెగ్గించుకున్న బంగ్లా క్రికెటర్లు





బంగ్లాదేశ్ క్రికెటర్లు తమ పంతం నెగ్గించుకున్నారు. ఇటీవల బంగ్లాదేశ్ క్రికెట్‌లో రాజకీయ సంక్షోభం నెలకున్న సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) డైరెక్టర్, ఆర్థిక సంఘ ఛైర్మన్ నజ్ముల్ ఇస్లాం బుధవారం బంగ్లా ప్లేయర్లపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారు. దీంతో అతడికి వ్యతిరేకంగా బంగ్లా ప్లేయర్లు నిరసన తెలిపారు. నజ్ముల్‌ను బోర్డు నుంచి తొలగించకపోతే బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్(బీపీఎల్), అంతర్జాతీయ మ్యాచ్‌లను బహిష్కరిస్తామని బంగ్లాదేశ్ క్రికెటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బీసీబీకి వార్నింగ్ ఇచ్చింది.

ఈ క్రమంలో నజ్ముల్ ఇస్లాంను పదవి నుంచి తొలగించకుండా.. కేవలం షోకాజ్ నోటీసు జారీ చేసి బీసీబీ సరిపెట్టింది. అయినా, బంగ్లా ఆటగాళ్లు వెనక్కి తగ్గలేదు. గురువారం బీపీఎల్‌లో భాగంగా రెండు మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా ప్లేయర్లు మైదానంలోకి రాలేదు. దీంతో వివాదం మరింత ముదురుతోందని గ్రహించిన బీసీబీ.. నజ్ముల్‌ను బోర్డు ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. గురువారం జరగాల్సిన రెండు మ్యాచ్‌లను వాయిదా చేశారు.

**నజ్ముల్ చేసిన వ్యాఖ్యలు ఇవే:**

బుధవారం నజ్ముల్ మీడియాతో మాట్లాడుతూ.. వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ ఆడే విషయంపై పలు వ్యాఖ్యలు చేశారు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో ఆడకపోతే బంగ్లా క్రికెట్ బోర్డుకు ఎలాంటి నష్టం ఉండదు. ఆటగాళ్లకు మాత్రమే నష్టం జరుగుతుంది. వారు ప్రపంచ కప్‌లో ఆడకపోతే ఎలాంటి పరిహారం ఉండదు. అలానే కోట్లకు కోట్లు వెచ్చిస్తున్నా బంగ్లా ప్లేయర్లు అంతర్జాతీయ టోర్నీల్లో మెరుగైన ప్రదర్శన చేయడం లేదు. వాళ్లు ఆడలేకపోయిన ప్రతిసారీ డబ్బులు తిరిగి అడుగుదాం' అని అన్నారు. ఆయన వ్యాఖ్యలపై బంగ్లాదేశ్ క్రికెటర్లు సీరియస్ అయ్యారు. ఆయనకు వ్యతిరేకంగా తమ నిరసనలు తెలిపారు.

# స్మిత్ సూపర్ సెంచరీ

బిగ్ బాష్ లీగ్-2025లో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ విధ్వంసం సృష్టించాడు. ఈ టోర్నీలో సిడ్నీ సిక్సర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న స్మిత్.. శుక్రవారం సిడ్నీ థండర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. 190 పరుగుల లక్ష్య ఛేదనలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన స్మిత్..



ప్రత్యర్థి బౌలర్లపై చెలరేగి ఆడాడు. రైన్ హార్డ్లీ వేసిన 12వ ఓవర్లో స్మిత్ వరుసగా నాలుగు సిక్సర్లు, ఒక ఫోర్‌తో ఏకంగా 32 పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలో కేవలం 41 బంతుల్లో తన నాలుగో బీబీఎల్ సెంచరీని సాధించాడు. స్మిత్ 5 ఫోర్లు, 9 సిక్సులతో సరిగ్గా వంద పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు బాబర్ ఆజం (39 బంతుల్లో 47) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో సిడ్నీ సిక్సర్స్ లక్ష్యాన్ని 17.2 ఓవర్లలో కేవలం 5వికెట్లు కోల్పోయి ఛేధించింది. సిడ్నీకి ఇది వరుసగా నాలుగో విజయం.

**వార్నర్ సెంచరీ వృథా....**

ఇక ఇదే మ్యాచ్‌లో ఆసీస్ మాజీ ఓపెనర్,సిడ్నీ థండర్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ కూడా సెంచరీ సాధించినా... (65 బంతుల్లో 11ఫోర్లు, 4 సిక్సులతో 110 నాటౌట్) ఉపయోగం లేకపోయింది. మిగితా ప్లేయర్ల నుంచి సహకరం లేకపోవడంతో సిడ్నీ 200 పరుగుల మార్క్ ను దాటలేకపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన సిడ్నీ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. కాగా వార్నర్‌కు ఈ ఏడాది సీజన్ లో ఇది రెండో సెంచరీ.

# త్వరలో బంగ్లాలో ఐసీసీ పర్యటన

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రతినిధులు త్వరలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ (బీసీబీ)తో బంగ్లాదేశ్‌లోనే సమావేశం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీని అనంతరం టీ-20 వరల్డ్ కప్-2026లో ఆ జట్టు పాల్గొనబోయే మ్యాచ్‌ల వేదికల మార్పు గురించి ఐసీసీ అధికారంగా తన తుదినిర్ణయం ప్రకటించే అవకాశమున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.




ప్రస్తుతానికైతే... టీ20 వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ పాల్గొనబోయే అంశంపై ఇంకా ఉత్కంఠ వీడలేదు. బంగ్లాదేశ్‌లో కొంతకాలంగా రాజకీయ అనిశ్చితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆ దేశంలో వరుసగా హిందువులపై దాడులు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్ రెహమాను ఐపీఎల్ మినీవేలంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ రూ.9.20 కోట్లకు దక్కించుకున్న విషయమై విమర్శలు వచ్చాయి. దీంతో బీసీసీఐ ఆదేశాలతో కేకేఆర్ అతడిని విడుదల చేసింది. ఈ పరిణామాల అనంతరం బంగ్లాదేశ్ ప్రభుత్వం తమ దేశంలో ఐపీఎల్ ప్రసారాలను నిలిపివేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. టీ20 వరల్డ్ కప్ 2026లో తమ మ్యాచ్‌లను భద్రతా కారణాల రీత్యా భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని ఐసీసీకి లేఖ రాసింది. అయితే ఐసీసీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. దీంతో బీసీబీ నాలుగు సార్లు ఐసీసీకి ఈ విషయమై విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. టీ20 వరల్డ్ కప్ ఫిబ్రవరి 7న ప్రారంభం కానుంది. షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ గ్రూప్ స్టేజిలో తన మ్యాచ్‌లను కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఫిబ్రవరి 7న వెస్టిండీస్, 9న ఇటలీతో, 14న ఇంగ్లాండ్, 17న ముంబయిలోని వాంఖడే స్టేడియంలో నేపాల్‌తో ఆడాల్సిఉంది. మెగా టోర్నీ ప్రారంభానికి చాలా తక్కువ సమయమే ఉన్నందున వేదికల మార్పు సాధ్యం కాకపోవచ్చని బీసీబీకి ఐసీసీ చూచాయగా చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే త్వరలోనే ఐసీసీ అధికారికంగా అసలు విషయాన్ని ప్రకటించే అవకాశముంది.



# చిన్నస్వామిలో భద్రతకు రూ.4.5 కోట్లతో ఏఐ కెమెరాలు

## - ఆర్సీబీ ప్రతిపాదన

గత ఏడాది తొక్కిసలాట ఘటన నేపథ్యంలో.. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ 2026 మ్యాచ్‌ల నిర్వహణపై సందిగ్ధత నెలకొంది. స్టేడియానికి సేఫ్టీ క్లియరెన్స్ ఉంటేనే మ్యాచ్‌లకు అనుమతిస్తామని కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రద్దీ నిర్వహణకు సంబంధించి ఓ ప్రతిపాదనతో ఆర్సీబీ ముందుకొచ్చింది. స్టేడియంలో 300 నుంచి 350 ఏఐ-ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేస్తామని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌కు ప్రతిపాదనలు పంపింది. ఈ అధునాతన నిఘా సాంకేతికత వల్ల స్టేడియం వద్ద రద్దీని సమర్థంగా నిర్వహించేందుకు కేఎస్‌సీఏ, పోలీసులకు సాధ్యమవుతుంది. 'క్యూలైన్లు క్రమబద్ధంగా కొనసాగేలా, రియల్ టైమ్ ఎంట్రీ, ఎగ్జిట్ ట్రాకింగ్ ద్వారా అనుమతి లేని వ్యక్తుల కదలికలను గుర్తించేలా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. ఈ చర్యల ద్వారా ప్రేక్షకుల భద్రతను గణనీయంగా మెరుగుపర్చవచ్చు. ఈ ఏఐ కెమెరాల ఏర్పాటు మొత్తానికయ్యే రూ.4.5 కోట్ల ఖర్చును భరించేదుకు సిద్ధంగా ఉన్నామని ఆర్సీబీ ప్రతిపాదించింది. ఐపీఎల్ 2025లో ఆర్సీబీ చాంపియన్‌గా నిలవగా.. జూన్ 4న చిన్నస్వామి స్టేడియంలో సంబరాలు నిర్వహించారు. అప్పుడు స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైకెల్ డి. కున్హా నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జ్యుడిషియల్ కమిషన్ వేసింది. ఈ కమిషన్ చిన్నస్వామి స్టేడియం మ్యాచ్‌ల నిర్వహణకు సురక్షితం కాదని తేల్చింది. నిర్వహణ లోపాలతో ఇటీవల విజయ్ హజారే ట్రోఫీ పోటీలకూ పోలీసులు అనుమతించలేదు.

# ఆ నిర్ణయం వెనుక గంభీర్ పాత్ర..

టీమిండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ కెప్టెన్సీ తొలగింపు వివాదం మరోసారి వార్తల్లోకెక్కింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని భారత్‌కు అందించినప్పటికీ.. రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తొలగించడం తీవ్ర చర్చకు దారితీసింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయం వెనుక హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రభావం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ మాటలు నిజమేనంటూ మాజీ క్రికెటర్ మనోజ్ తివారి పరోక్షంగా సంచలన వ్యాఖ్యలు చేశాడు. శుక్రవారం ఓ స్పోర్ట్స్ ఛానల్‌తో మనోజ్ తివారి మాట్లాడుతూ.. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించడానికి ప్రాథమిక కారణం ఏమిటో నాకు తెలియదు. అయినప్పటికీ కొన్నిసార్లు తెర వెనుక చాలా విషయాలు జరుగుతాయి. రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించడం విషయంలో హెడ్ కోచ్ గంభీర్ పాత్ర కచ్చితంగా ఉండి ఉంటాయి. కెప్టెన్సీ మార్పును చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రకటించినప్పటికీ.. కోచ్ ప్రమేయం లేకుండా ఇలాంటివి జరగవు. ఒకరి భుజంపై తుపాకీ పెట్టి.. మరొకరు కాల్చినట్లుగా ఈ వ్యవహారం కనిపిస్తోంది. టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన కెప్టెన్‌ను మార్చడం వెనుక క్రికెట్ లాజిక్ ఏముందో నాకు అర్థం కావడం లేదు. మూడుసార్లు డబుల్ సెంచరీలు బాదిన, జట్టు కోసం నిస్వార్థంగా ఆడే ఆటగాడి సామర్థ్యాన్ని శంకించడం తప్పు. బీసీసీఐ నిర్ణయం తనకు చాలా బాధ కలిగించిందని మనోజ్ తివారీ వ్యాఖ్యానించారు.